http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శుక్రవారం 3 జూలై 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

### బెంగళూరు ఇస్రో కేంద్రానికి

## బాంబు బెదిరింపు కలకలం

- బెంగళూరులోని ఇస్రో ప్రధాన కార్యాలయానికి బాంబు బెదిరింపు
- చైర్మన్ కార్యాలయానికి ఈమెయిల్ ద్వారా అందిన సందేశం
- రంగంలోకి దిగిన బాంబ్ స్క్వాడ్, ప్రాంగణంలో క్షుణ్ణ తనిఖీలు
- తనిఖీల్లో ఏమీ లభ్యం కాలేదని, ఉత్తుత్తిదేనని ప్రకటన

2

## భారత్, జపాన్ బంధం మరింత బలోపేతం



- ఇండో పసిఫిక్‌లో శాంతి, భద్రతే ఉమ్మడి లక్ష్యం: జపాన్ ప్రధాని
- భారత్- జపాన్ వార్షిక సదస్సులో కీలక ఒప్పందాలు
- స్వేచ్ఛాయుత, శాంతియుత ఇండో- పసిఫిక్‌కు ఉమ్మడి కట్టుబాటు
- ఖనిజాలు, బ్యాటరీలు, ఔషధాలు, బయోగ్యాస్ రంగాల్లో సహకారం

2

### తెలంగాణ అప్పులపై నేను చెప్పింది తప్పయితే

# రాజీనామా చేసేందుకు సిద్ధం

- మా ఆరోపణలపై కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదు?
- హరీశ్‌రావు, కేటీఆర్ ఇంకా బుకాయిస్తున్నారు
- రాష్ట్ర అప్పులకే నెలకు రూ.6 వేల కోట్ల వడ్డీ కడుతున్నాం
- కేసీఆర్‌తో చెప్పించాలన్న మంత్రి జూపల్లి



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర అప్పులపై బుధవారం తాను చెప్పిన అంకెలు తప్పయితే రాజీనామా చేసేందుకు సిద్ధమని ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. తన వద్ద అప్పులకు సంబంధించి అన్ని రికార్డులూ ఉన్నాయని, బీఆర్ఎస్ నేతలు చర్చకు రావాలని మరోసారి సవాల్ విసిరారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ - మిగతా3లో

### విద్యార్థులతో పాటు టీచర్లకూ

# బ్రేక్‌ఫాస్ట్, లంచ్



- ఇక సర్కార్ బడి టీచర్లకు డబుల్ బెనిఫిట్స్
- రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో మరో వినూత్న నిర్ణయం తీసుకుంది.
- ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మాత్రమే అందుతున్న ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాన్ని ఇకపై ఉపాధ్యాయులు, లెక్చరర్లు, బోధనేతర సిబ్బందికీ విస్తరించనుంది
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ-కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది..

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగంలో మరో వినూత్న నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే అందుతున్న ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజన సదుపాయాన్ని ఇకపై ఉపాధ్యాయులు, లెక్చరర్లు, బోధనేతర సిబ్బందికీ విస్తరించనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన తొలి ఈ-కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనకు - మిగతా3లో



### పరస్పర విశ్వాసమే

## అతిపెద్ద వ్యూహాత్మక ఆస్తి


- భారత్- జపాన్ ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని మోదీ
- భారత్- జపాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త పుంతలు
- ఏఐ, రక్షణ, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో ఒప్పందాలు
- సాంకేతికతను మూలస్తంభంగా అభివర్ణించిన ప్రధాని మోదీ

2

## అయోధ్య రామయ్య విరాళాల చోరీ కేసు

- మోదీకి కాంగ్రెస్ లేఖ- సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని డిమాండ్
- కలకలం రేపుతోన్న అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగం కేసు
- భారత ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసిన కేసీ వేణుగోపాల్
- చోరీ హిందూ విశ్వాసానికి, మతానికి చేసిన ఘోరమైన ద్రోహంగా అభివర్ణన

2



# పేదల పేరిట పట్టాలు

- హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం గుడ్ న్యూస్..
- కొత్తగా ఎదురుచూస్తున్నవారికి పండుగే..
- నగరవాసులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై ప్రభుత్వం క్లారిటీ
- త్వరలనే స్థలాల సేకరణ పూర్తి కానుండగా.. అనంతరం టెండర్లు పిలిచి నిర్మాణం పూర్తి చేయనుంది
- అనంతరం పేదలకు పట్టాలు ఇవ్వనున్నట్లు మంత్రి పొంగులేటి స్పష్టం

హైదరాబాద్

హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు తెలంగాణ సర్కార్ శుభవార్త అందించింది. ఇన్నర్‌రింగ్ రోడ్డు ప్రాంతంలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు నిర్మించనున్నట్లు గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టతిచ్చారు. గురు వారం నగరంలో ఉన్నతాధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహిం చిన ఆయన.. అనంతరం మీడియాతో మా ట్లాడారు. ఈ సందర్భంగా నగరంలో ఇందిరమ్మ ఇళ్ల - మిగతా3లో





## రెండు, మూడు నెలల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం

- అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు స్థిరంగా కొనసాగడమే ఇందుకు కీలకం
- పాత నిల్వలు అధిక ధరకు కొన్నందున కంపెనీలకు భారీ నష్టాలు
- ఇప్పటికే పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 తగ్గించిన నయారా ఎనర్జీ
- ఇప్పటికే తగ్గిన కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరలు

### యూరియా యాప్‌తో

# రైతుల కష్టాలు

- బుకింగ్ అయ్యేలోపు అయిపోతున్నాయంటూ ఆవేదన
- పక్కదారి పడుతున్న యూరియా
- ప్రభుత్వం యాప్ తెచ్చినా ఆగని సొసైటీ, డీలర్ల మాయజాలం
- ప్రైవేటు డీలర్ల వద్ద యూరియా బస్తాలు ఉన్నా యాప్‌లో చూపని వైనం
- యూరియా బస్తాలను యాప్‌లో చూపించని ప్రైవేట్ డీలర్లు



హైదరాబాద్

ఓవైపు యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతుంటే మరోవైపు అన్నదాతలకు అందాల్సిన ఎరువులు పక్కదారి పడుతున్నాయి. యూరియా పంపిణీకి ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నా డీలర్లు, సొసైటీల మాయాజాలం ఆగడం లేదు. తమకు రావాల్సిన ఎరువుల బస్తాలు మాయ మవుతున్నాయని కర్షకులు వాపోతున్నారు. ప్రభుత్వం పారద ర్శకంగా యూరియా పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎరువుల పంపిణీ పారదర్శకంగా జరగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక యాప్ తీసుకొచ్చింది. - మిగతా3లో



### తుది దశకు

## భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం చర్చలు

- 99 శాతం చర్చలు పూర్తయ్యాయని తెలిపిన కేంద్ర మంత్రి
- టారిఫ్ ప్రయోజనాలపై చట్టపరమైన అంశమే చివరి అడ్డంకి అని వెల్లడి
- చైనా, ఆగ్నేయాసియా దేశాల కన్నా భారత్‌కు ప్రాధాన్యత కల్పించడమే లక్ష్యం

2

### నీట్, జేఈఈ ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌లో

# భారీ మార్పులు?!

- విద్యార్థులపై పరీక్షల ఒత్తిడిని గణనీయంగా తగ్గించే లక్ష్యం
- ఇకపై అడ్మిషన్ల మెరిట్ జాబితాలో క్లాస్ 12 బోర్డు పరీక్షల మార్కులకు 50 శాతం వెయిటేజీ కల్పించాలని కేంద్ర విద్యాశాఖ యోచన

2

# పరస్పర విశ్వాసమే అతిపెద్ద వ్యూహాత్మక ఆస్తి

'పరస్పర విశ్వాసమే అతిపెద్ద వ్యూహాత్మక ఆస్తి' అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారత్, జపాన్ దేశాలు రక్షణ రంగంలో మొట్టమొదటి సారిగా ఒక ఉమ్మడి ప్రాజెక్టుపై చారిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకున్నాయని ఆయన తెలిపారు. దీనితో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సాంకేతికతలో సరికొత్త భాగస్వామ్యం కోసం ఇరు దేశాల ఒక ఉమ్మడి విజన్‌ను ఆవిష్కరించాయని చెప్పారు. దిల్లీలో జరిగిన భారత్–జపాన్ 16వ వార్షిక సదస్సులో జపాన్ ప్రధాని సనాయె తకాయిచితో కలిసి ప్రధాని మోదీ ఈ కీలక ప్రకటనలు చేశారు. జపాన్? నాయకురాలు తన 'చెల్లెలు' అని మోదీ సంబోధించారు. "భారత్–జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశం కోసం భారత్‌కు విచ్చేసిన నా చెల్లెలు, జపాన్? ప్రధాని సనాయె తకాయిచికి స్వాగతం పలుకుతున్నా. ఆమె జపాన్ మొట్టమొదటి మహిళా ప్రధాని, అలాగే దూరదృష్టి కలిగిన, ప్రజాదరణ పొందిన నాయకురాలు. ఆమె జపాన్‌లోని నారా ప్రిఫెక్చర్‌కు చెందినవారు. ఆ ప్రాంతం భారత్?, జపాన్ మధ్య ఉన్న ఉమ్మడి బౌద్ధ వారసత్వానికి ఒక కీలక కేంద్రంగా ఉంది. కొద్ది రోజుల క్రితం జరిగిన +7 శిఖరాగ్ర సమావేశంలో, ప్రపంచ సంక్షోభ సమయంలో పరస్పర విశ్వాసమే మన అత్యంత విలువైన వ్యూహాత్మక ఆస్తి అని నేను చెప్పాను. గత కొన్ని దశాబ్దాలుగా, ఆటోమొబైల్ నుంచి ఎలక్ట్రానిక్స్ వరకు వివిధ రంగాల్లో భారత్?కు సహకారం అందించడంలో జపాన్ కీలక పాత్ర పోషిస్తోంది.



నేడు, ప్రధాని పర్యటనతో ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యంలో మేం ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నాం."

**ఇరుదేశాల భాగస్వామ్యం మరింత బలోపేతం**

భారత్– జపాన్ దేశాల మధ్య పెట్టుబడి భాగస్వామ్యం క్రమంగా బలపడుతోందని మోదీ పేర్కొన్నారు. గడిచిన ఏడాది కాలంలో సుమారు 120 కొత్త వ్యాపార ఒప్పందాలు కుదిరాయని, వీటి ద్వారా 10 బిలియన్ డాలర్లకు పైగా జపాన్ పెట్టుబడులు భారతదేశానికి రానున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఫైనాన్షియల్ సర్వీసెస్ ఏజెన్సీల మధ్య కుదిరిన ఒప్పందం, మూలధనం, పెట్టుబడుల ప్రవాహాన్ని మరింత సులభతరం చేస్తుందని అభిప్రాయపడ్డారు. అలాగే, ఫార్మాస్యూటికల్స్, వైద్య పరికరాలు, బయోటెక్నాలజీ రంగాల్లో కుదిరిన ఒప్పందాల ద్వారా, ప్రపంచ ఆరోగ్య భద్రతకు కూడా దోహదం చేస్తాయని తెలిపారు. తమ టార్గెట్,? జపాన్ నుంచి భారత్?కు 10 ట్రిలియన్?ల పెట్టుబడులను ఆకర్షించడం, రానున్న దశాబ్ద కాలంలో దేశంలో పనిచేస్తున్న జపాన్ కంపెనీల సంఖ్యను రెట్టింపు చేయడమేనని స్పష్టం చేశారు. ఇక, దేశంలో నిరంతరంగా జరుగుతున్న సంస్కరణలు వ్యాపారం చేసే సౌలభ్యాన్ని మెరుగుపరిచాయని, ఈ అవకాశాన్ని జపాన్ కంపెనీలు కూడా సద్వినియోగం చేసుకోవచ్చునని మోదీ అభిప్రాయపడ్డారు.

**'ఇంధన భద్రతపై కీలక నిర్ణయాలు తీసుకున్నాం'**

మరోవైపు, ఆర్థిక భద్రత కోసం ఉమ్మడి రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు మోదీ పేర్కొన్నారు. "ఆర్థిక భద్రత కోసం మేమిప్పుడు ఒక ఉమ్మడి రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేశాం. దీని ద్వారా, సెమీకండక్టర్లు, క్వాంటం టెక్నాలజీ, అధునాతన మెటీరియల్స్ వంటి వ్యూహాత్మక రంగాల్లో సరఫరా గొలుసు స్థితిస్థాపకతను బలోపేతం చేస్తాం. అలాగే, నేటి అనిశ్చిత యుగంలో, ఆర్థిక, ఇంధన భద్రత ప్రాముఖ్యతను భారత్, జపాన్ దేశాలు పూర్తిగా అర్థం చేసుకున్నాయి. దీనిపై కూడా మేం కీలక నిర్ణయాలు తీసుకున్నాం. దేశం అంతటా 1000 బయోగ్యాస్, సేంద్రియ ఎరువుల ప్లాంట్లను స్థాపించడంలో భారత్– జపాన్ బయోగ్యాస్ చొరవ మాకు సహాయపడుతుంది. ఇది మా 'గోబర్‌ధన్' చొరవను మరింత బలోపేతం చేస్తుంది. గ్రామాల్లో సుస్థిరత, శ్రేయస్సు, గ్రామీణ జీవనోపాధికి కొత్త ఊపునిస్తుంది" అని మోదీ పేర్కొన్నారు.

# భారత్, జపాన్ బంధం మరింత బలోపేతం

భారత్, జపాన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగులు పడ్డాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు మూడు రోజుల అధికారిక పర్యటన కోసం భారత్‌కు వచ్చిన జపాన్ ప్రధాని సనాయె తకాయిచి గురువారం దిల్లీలో ప్రధాని మోదీతో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. అనంతరం ఇరు దేశాల మధ్య పలు కీలక అవగాహన ఒప్పందాలు కుదిరాయి. ఈ సందర్భంగా మాట్లాడిన జపాన్ ప్రధాని, స్వేచ్ఛాయుత, సుసంపన్నమైన, నిబంధనల ఆధారిత ఇండో–పసిఫిక్ ప్రాంత నిర్మాణం భారత్, జపాన్ ఉమ్మడి లక్ష్యమని స్పష్టం చేశారు. ఈరోజు ప్రారంభించిన కార్యక్రమాలు ఆసియా–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, అభివృద్ధికి దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్, జపాన్ కూడా ఉన్నాయని సనాయే తకాయిచి అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, మార్కెట్ ఆర్థిక వ్యవస్థలను విశ్వసించే దేశాలుగా రెండు దేశాలు కలిసి అనేక కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాయని చెప్పారు. ఈ కార్యక్రమాల ద్వారా ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, భద్రత, ఆర్థిక పురోగతి మరింత బలపడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీ తనను "అందమైన చెల్లెలు"గా సంబోధించడం సంతోషంగా అనిపించిందని తకాయిచి వ్యాఖ్యానించారు. భారత్‌తో జపాన్‌కు ఉన్న ప్రత్యేక సంబంధాలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయని చెప్పారు. ఇటీవల తాము ప్రకటించిన నవీకరించిన "ఫ్రీ అండ్ ఓపెన్ ఇండో–పసిఫిక్" విధానానికి అనుగుణంగా భారత్‌తో వ్యూహాత్మక సహకారాన్ని మరింత విస్తరించేందుకు అంగీకరించినట్లు వెల్లడించారు.

**కీలక రంగాల్లో అవగాహన ఒప్పందాలు**



రక్షణ రంగంలోనూ ఇరు దేశాల మధ్య సహకారం మరింత పెరగనుందని జపాన్ ప్రధాని తెలిపారు. జపాన్ రక్షణ దళాలు, భారత నౌకాదళం కలిసి సంయుక్త విన్యాసాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే ఈ ఏడాది ముగిసేలోపు భారత్– జపాన్ విదేశాంగ, రక్షణ మంత్రుల 2ం2 సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. అంతర్జాతీయ ఇంధన సంస్థ (×జూూ)లో భారత్ సభ్యత్వానికి జపాన్ మద్దతు కొనసాగుతుందని కూడా ఆమె స్పష్టం చేశారు. ఈ పర్యటనలో భాగంగా పలు కీలక రంగాల్లో అవగాహన ఒప్పందాలు కుదిరాయి. భారత భూగర్భ సర్వే సంస్థ, జపాన్ ఆర్గనైజేషన్ ఫర్ మెటల్స్ అండ్ ఎనర్జీ సెక్యూరిటీ మధ్య భూగర్భ శాస్త్రం, కీలక ఖనిజాల అన్వేషణలో సహకారానికి సంబంధించి ఒక అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగాయి. భవిష్యత్ అవసరాలకు కీలకమైన ఖనిజ వనరుల గుర్తింపు, అన్వేషణలో ఈ ఒప్పందం ఉపయోగపడనుంది.

ఔషధాలు, వైద్య పరికరాల రంగంలో సహకారం పెంపునకు మరో అవగాహన ఒప్పందం కుదిరింది. అలాగే భారత భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ, జపాన్ ఆర్థిక, వాణిజ్య, పరిశ్రమల శాఖల మధ్య బ్యాటరీల తయారీ, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి సంబంధించి మరో ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఎలక్ట్రిక్ వాహనాల విస్తరణ, స్వచ్ఛ ఇంధన రంగానికి ఇవి దోహదపడనున్నాయి. ఇక సహకార మంత్రిత్వ శాఖ, పశుసంవర్ధక శాఖలతో కలిసి బయోగ్యాస్, సేంద్రియ ఎరువుల ఉత్పత్తి, వినియోగాన్ని విస్తరించేందుకు కూడా మరో అవగాహన ఒప్పందం కుదిరింది. ఇంధన భద్రత, గ్రామీణాభివృద్ధి, సుస్థిర రవాణా వ్యవస్థ అభివృద్ధికి ఈ సహకారం ఉపయోగపడుతుందని అధికారులు భావిస్తున్నారు. ద్వైపాక్షిక సమావేశానికి ముందు జపాన్ ప్రధానికి రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం లభించింది. అధికారిక స్వాగత కార్యక్రమంలో ప్రధాని మోదీ తన మంత్రివర్గ సహచరులు, ఇతర ఉన్నతాధికారులను జపాన్ ప్రధానికి పరిచయం చేశారు. అనంతరం హైదరాబాద్ హౌస్‌లో ఇరు దేశాల ప్రతినిధి బృందాల మధ్య ఉన్నతస్థాయి చర్చలు జరిగాయి. పరస్పర విశ్వాసం ఆధారంగా ఏర్పడిన ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించినట్లు అధికారులు తెలిపారు. జూలై 1 నుంచి 3 వరకు సనాయే తకాయిచి భారత్‌లో అధికారిక పర్యటన కొనసాగనుంది. ఈ సందర్భంగా జరిగిన 16వ భారత్––జపాన్ వార్షిక సదస్సులో ద్వైపాక్షిక సంబంధాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, సముద్ర భద్రత, కీలక సాంకేతిక రంగాలు, శక్తి భద్రతతో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై కూడా ఇరు దేశాల నేతలు అభిప్రాయాలు పంచుకున్నారు. భారత్, జపాన్ మధ్య సంబంధాలు శతాబ్దాల నాటి సాంస్కృతిక, నాగరికత సంబంధాలపై ఆధారపడి ఉన్నాయి.

# అయోధ్య రామయ్య విరాళాల చోరీ కేసు

రామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ గురువారం ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఈ విరాళాల చోరీని ఆయన 'చందా చోరీ మెగా స్కాండల్'గా అభివర్ణించారు. ఈ ఘటనపై తక్షణమే సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. భక్తులు అయోధ్య రామయ్యకు సమర్పించిన వందలాది కోట్ల రూపాయల విరాళాలు చోరీ కావడాన్ని భారీ మోసంగా పేర్కొన్నారు. ఇది హిందూ విశ్వాసానికి, మతానికి, జీవన విధానానికి చేసిన ఘోరమైన ద్రోహంగా అభివర్ణించారు. "శ్రీరాముడుని న్యాయానికి, ధర్మానికి ప్రతిరూపంగా హిందువులు పూజిస్తారు. అయోధ్య రామమందిర విరాళాల చోరీపై వచ్చిన ఆరోపణపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలి. అలాంటి చోరీ ఆరోపణలను మరుగున పడేయడానికి అనుమతించడం రామయ్య భక్తులకు తీవ్రమైన అన్యాయం చేయడమే అవుతుంది. అయోధ్యలోని రామ మందిరంలో జరిగిన భారీ ఆర్థిక మోసం, దొంగతనం, విరాళాల దుర్వినియోగం వంటి దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి రావడం పట్ల లక్షలాది మంది భారతీయులు వ్యక్తం చేస్తున్న తీవ్ర ఆవేదన, ఆగ్రహాన్ని తెలియజేయడానికే నేను మీకు (మోదీనుద్దేశించి) ఈ లేఖ రాస్తున్నాను. శ్రీరాముడిపై ఉన్న ప్రగాఢ విశ్వాసం, భక్తితో తమ కష్టార్జితాన్ని, జీవిత పొదుపును వెచ్చించి సమర్పించిన సామాన్య పౌరుల కానుకలను సిగ్గులేకుండా కొందరు దోచుకున్నారు. లక్షలాది మంది పవిత్రంగా భావించే రామ మందిరం పవిత్రతనే దెబ్బతీశారు. శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ కళ్ల ముందే అత్యంత వ్యవస్థీకృతమైన ఒక ముఠా పనిచేస్తోందని కొనసాగుతున్న ప్రాథమిక విచారణలో వెల్లడైంది. " అని ప్రధాని మోదీకి రాసిన లేఖలో కేసీ వేణుగోపాల్ తెలిపారు.

**'సీసీటీవీ ఫుటేజీని చెరిపేశారు'**

కానుకల లెక్కింపు సిబ్బంది సాధారణ నిఘాను తప్పించుకుని ప్రతిరోజూ పెద్ద మొత్తంలో నగదు, విలువైన ఆభరణాలను దోచుకున్నారని కేసీ వేణుగోపాల్ ఆరోపించారు. మరోవైపు ఈ నేరపూరిత కార్యకలాపాల ఆనవాళ్లను చెరిపివేయడానికి 7 నుంచి 8 నెలల కీలకమైన సీసీటీవీ ఫుటేజీని ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేశారని మండిపడ్డారు. ఈ దోపిడీ కేవలం కొందరు అవినీతి ఉద్యోగుల పని కాదని, పైఅధికారుల



కుమ్మక్కుతో నడిపిన కుట్రని స్పష్టంగా అర్థమవుతోందన్నారు. అదే సమయంలో విరాళాల దుర్వినియోగానికి సంబంధించిన ఫిర్యాదులను విస్మరించడం, ఉద్దేశపూర్వకంగా అణచివేయడం జరిగిందని మండిపడ్డారు. 2020–21లోనే లెక్కల్లో చూపని బంగారు, వెండి ఆభరణాలను అక్రమంగా తరలిస్తున్నారని హెచ్చరించిన ట్రస్ట్ మాజీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ మాటలను లెక్కజేయకుండా ఆయన్ను విధుల నుంచి తొలగించారని అన్నారు. అయోధ్య రామమందిర విరాళాల చోరీపై జూన్ 13న ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్, ఆ తర్వాత జూన్ 25న నమోదైన ఎఫ్ఐఆర్ కేవలం కంటితుడుపు చర్యగానే కనిపిస్తున్నాయని ఆరోపించారు.

**చిన్న చేపలనే అరెస్ట్ చేశారు : కేసీ వేణుగోపాల్**

"అయోధ్య రామయ్య విరాళాల చోరీ కేసులో ఇప్పటివరకు కేవలం డ్రైవర్లు, క్లర్కులు, అవుట్ సోర్సింగ్ క్యాషియర్ల వంటి చిన్న చేపలను మాత్రమే పట్టుకున్నారు. కానీ ఈ బహిరంగ దోపిడీకి సహకరించిన వ్యవస్థాగత మద్దతు, బాధ్యులైన ఉన్నతాధికారుల వ్యవస్థ మాత్రం అలాగే ఉండిపోయింది. అపారమైన రాజకీయ, వ్యవస్థాగత ప్రభావం కలిగిన వ్యక్తులపై దర్యాప్తు చేయడానికి యూపీ ప్రభుత్వం నియమించిన సిట్‌కి తగిన సామర్థ్యం గానీ, వ్యవస్థాగత స్వతంత్రత గానీ లేవు. కోట్లాది రూపాయల ఈ నిధుల దుర్వినియోగానికి సూత్రధారులుగా ఉన్న పెద్ద చేపలను కాపాడుతూనే, మిగిలిన ఆధారాలను కూడా తుడిచిపెట్టేం దుకు సిట్ దర్యాప్తును వాడుకుంటున్నారనే ఆందోళన పెరుగుతోంది. శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అనేది 2020లో భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఒక ప్రజా ట్రస్ట్. కాబట్టి విరాళాల కుంభకోణంలో అత్యున్నత స్థాయి జవాబుదారీతనం అవసరం. అయోధ్య విరాళాలను భద్రంగా ఉంచడం, శ్రీరాముని పేరిట స్థాపించిన సంస్థ పవిత్రతను కాపాడటంలో ప్రభుత్వ చిత్తశుద్ధి, సామర్థ్యంపై 140 కోట్ల మంది భారతీయులకు ఉన్న నమ్మకాన్ని పునరుద్ధరించడం ప్రభుత్వం, ప్రభుత్వాధినేతగా మీ (మోదీనుద్దేశించి) నైతిక బాధ్యత. అందువల్ల సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విరాళాల చోరీ కేసుపై ఒక ఉన్నత స్థాయి స్వతంత్ర సంస్థ ద్వారా నిష్పక్షపాతమైన దర్యాప్తు జరగాలి" అని కేసీ వేణుగోపాల్ స్పష్టం చేశారు.

## తుది దశకు భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం చర్చలు

భారత్, అమెరికా మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చలు తుది దశకు చేరుకున్నాయి. ఈ ఒప్పందానికి సంబంధించిన ప్రక్రియ దాదాపు 99 శాతం పూర్తయిందని, కేవలం ఒకే ఒక్క కీలక అంశంపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. ఈ ఒప్పందం ద్వారా అమెరికా మార్కెట్‌లో ప్రాంతీయ పోటీదారుల కంటే భారత్‌కు విశేష ప్రాధాన్యత లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఢిల్లీలో నిర్వహించిన 'ఇండో–జపాన్ స్ట్రాటజిక్ డైలాగ్' కార్యక్రమంలో పీయూష్ గోయల్ ప్రసంగించారు. ఈ ఒప్పందం ఇరు దేశాలకూ అత్యంత న్యాయబద్ధంగా, సమతుల్యంగా ఉంటుందని ఆయన అభివర్ణించారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, భారత్‌కు సుంకాల పరంగా లబ్ధి చేకూర్చేందుకు అవసరమైన చట్టబద్ధమైన యంత్రాంగాన్ని రూపొందించడమే ప్రస్తుతం మిగిలి ఉన్న ఆ ఒక శాతం అడ్డంకి అని ఆయన వివరించారు. తయారీ రంగంలో ప్రధాన పోటీదారులైన చైనా, ఆగ్నేయాసియా దేశాల కంటే భారత్‌కు మెరుగైన ప్రాధాన్యత లభించాలని కోరుతున్నామని, దీనిపై అమెరికా సానుకూలంగా స్పందిస్తూ పరిష్కారం కోసం చురుగ్గా కృషి చేస్తోందని తెలిపారు. 2025 ప్రారంభంలో ఈ సమగ్ర ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు మొదలయ్యాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో మధ్యంతర ఒప్పందానికి సంబంధించిన ముసాయిదాను ఇరు దేశాలు ప్రకటించాయి. భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ సైతం ఈ ఒప్పందం తుది దశకు చేరుకుందని, కేవలం ఒక శాతం మాత్రమే పెండింగ్‌లో ఉందని ఇటీవల వ్యాఖ్యానించారు. జూలై 24న అమెరికా తాత్కాలిక టారిఫ్ చర్యల గడువు ముగియనున్న నేపథ్యంలో, ఆలోపే తొలి విడత ఒప్పందంపై సంతకాలు జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## బెంగళూరు ఇస్రో కేంద్రానికి బాంబు బెదిరింపు కలకలం

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రధాన కార్యాలయంలో గురువారం బాంబు బెదిరింపు కలకలం రేపింది. బెంగళూరులోని ఇస్రో కేంద్రానికి ఈమెయిల్ ద్వారా వచ్చిన ఈ బెదిరింపు నకిలీదని పోలీసులు నిర్ధారించారు. దీంతో అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఇస్రో కేంద్రంలోని చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ కార్యాలయానికి ఈ బెదిరింపు మెయిల్ అందింది. వెంటనే అప్రమత్తమైన ఇస్రో సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. దీంతో బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ముందుజాగ్రత్త చర్యగా ప్రాంగణాన్ని ఖాళీ చేయించి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు కానీ, అనుమానాస్పద వస్తువులు కానీ లభ్యం కాలేదని అధికారులు స్పష్టం చేశారు. బాంబు బెదిరింపుపై పోలీసులు కేసు నమోదు చేసి, ఈ–మెయిల్ పంపిన వారిని గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం ఇస్రో కార్యాలయంలో కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకున్నాయి. సాంకేతిక ఆధారాలతో నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇటీవల దేశంలోని పలు కీలక సంస్థలకు ఇలాంటి నకిలీ బెదిరింపులు వస్తున్న నేపథ్యంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. జూన్ 29న ఎన్ఐఏ, డీఆర్‌డీఓ వంటి సంస్థలకు బెదిరింపు ఈ–మెయిళ్లు పంపిన కేసులో ఢిల్లీ పోలీసులు ఘజియాబాద్‌కు చెందిన 36 ఏళ్ల వ్యక్తిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

## రెండు, మూడు నెలల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం

వాహనదారులకు ఊరటనిచ్చేలా కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి కీలక సంకేతాలిచ్చారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు ప్రస్తుత స్థాయిలోనే స్థిరంగా కొనసాగితే, రాబోయే రెండు, మూడు నెలల్లో దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం ఉందని ఆయన గురువారం వెల్లడించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ముడిచమురు ధరలు గరిష్ఠంగా ఉన్న సమయంలో కొనుగోలు చేసిన నిల్వలను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రస్తుతం వినియోగిస్తున్నాయని మంత్రి వివరించారు. దీనివల్ల జూన్ 30 నాటికి ప్రభుత్వ రంగ చమురు సంస్థలు పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ విక్రయాలపై సుమారు రూ. 74,781 కోట్ల మేర నష్టాలను చవిచూశాయని పేర్కొన్నారు. ధరల తగ్గింపుపై ఇప్పుడే వ్యాఖ్యానించడం తొందరపాటే అవుతుందని, అదంతా ముడిచమురు ధరల స్థిరత్వంపైనే ఆధారపడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇదిలావుండగా, ప్రైవేట్ రంగ ఇంధన రిటైలర్ 'నయారా ఎనర్జీ' జూలై 1 నుంచి తన అవుట్‌లెట్లలో లీటరు పెట్రోల్‌పై రూ. 5, డీజిల్‌పై రూ. 3 చొప్పున తగ్గించింది. గత రెండేళ్ల కాలంలో చమురు ధరలు తగ్గడం ఇదే తొలిసారి. అలాగే, వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ల ధరలను సైతం రూ. 183.50 మేర తగ్గించగా, గృహ వినియోగ సిలిండర్ల ధరల్లో మాత్రం ఎటువంటి మార్పు లేదు. గత నాలుగేళ్లలో భారత్‌లో పెట్రోల్ ధరలు కేవలం 5.58 శాతం, డీజిల్ ధరలు 6.23 శాతం మేర మాత్రమే పెరిగాయని, అదే సమయంలో అభివృద్ధి చెందిన దేశాల్లో 20 శాతం, పొరుగు దేశాల్లో 35 శాతం వరకు పెరిగాయని మంత్రి గుర్తు చేశారు. అంతర్జాతీయంగా తీవ్ర ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం తగ్గించి ప్రజలపై భారం పడకుండా చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రస్తుతం ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 102.12, డీజిల్ ధర రూ. 95.20 వద్ద స్థిరంగా కొనసాగుతోంది.

## నీట్, జేఈఈ ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌లో భారీ మార్పులు?!

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా మెడికల్, ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్, జేఈఈ వంటి ప్రవేశ పరీక్షల విధానంలో కేంద్ర ప్రభుత్వం కీలక మార్పులకు శ్రీకారం చుట్టే అవకాశం ఉంది. విద్యార్థులపై పరీక్షల ఒత్తిడిని గణనీయంగా తగ్గించే లక్ష్యంతో, ఇకపై అడ్మిషన్ల మెరిట్ జాబితాలో క్లాస్ 12 బోర్డు పరీక్షల మార్కులకు 50 శాతం వెయిటేజీ కల్పించాలని కేంద్ర విద్యాశాఖ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవలి కాలంలో పరీక్షల నిర్వహణలో ఎదురైన పేపర్ లీకేజీలు, మూల్యాంకన లోపాలు వంటి తీవ్రమైన వివాదాల నేపథ్యంలో, ప్రస్తుతం ఉన్న పరీక్షా విధానంపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కేవలం ఎంట్రన్స్ పరీక్షల మార్కులే కాకుండా, బోర్డు పరీక్షల మార్కులకు కూడా సమాన ప్రాధాన్యత లభిస్తుంది. ఎంట్రన్స్ పరీక్షల సిలబస్‌ను పాఠశాల పాఠ్యప్రణాళికకు అనుగుణంగా మార్చడం ద్వారా విద్యార్థులు కోచింగ్ సెంటర్లపై ఆధారపడటాన్ని తగ్గిస్తారు. విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి ఏడాదిలో ఒకటి కంటే ఎక్కువసార్లు పరీక్ష రాసే అవకాశం కల్పిస్తారు. పేపర్ లీకేజీల రిస్క్‌ను పూర్తిగా తగ్గించడానికి, క్రమంగా అడాప్టివ్ ఆన్ డిమాండ్ కంప్యూటర్ ఆధారిత పరీక్షల వైపు మళ్లనున్నారు. ప్రస్తుత విధానం ప్రకారం, మెడికల్, ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపు పూర్తిగా నీట్, జేఈఈ ఎంట్రన్స్ స్కోర్‌లపైనే ఆధారపడి జరుగుతోంది. బోర్డు పరీక్షలు కేవలం అర్హత సాధించడానికి మాత్రమే పరిమితమయ్యాయి. ఈ క్రమంలో విద్యార్థుల్లో పెరుగుతున్న మానసిక ఒత్తిడిని తగ్గించడానికి,అనధికారిక విద్యాసంస్థల వ్యాప్తిని, కోచింగ్ సంస్కృతిని అరికట్టడానికి విద్యాశాఖ నియమించిన తొమ్మిది మంది సభ్యుల ఉన్నత స్థాయి కమిటీ ఈ కీలక సిఫార్సులను సిద్ధం చేసింది. ఈ కమిటీ తన తుది నివేదికను త్వరలోనే ప్రభుత్వానికి సమర్పించనుంది.

# పేదల పేరిట పట్టాలు

-మొదటిపేజీ తరువాయి

నిర్మాణంపై అప్డేట్ ఇచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలిపారు. వీటి నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ ప్రక్రియ మరో రెండు, మూడు రోజుల్లోనే ముగియనుందని తెలిపారు. ఇవాళ తెలంగాణ కేబినెట్ భేటీ జరగ్గా.. దీనికి ముందు అధికారులతో పొంగులేటి సమావేశమయ్యారు.

**ప్రతీ నియోజకవర్గంలో రూ.500 చొప్పున ఇల్లు**

నగర పరిధిలో మొత్తం 19 నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ నియోజకవర్గాల్లో తొలుత పైలట్ ప్రాజెక్ట్ కింద ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రారంభించనున్నట్లు పొంగులేటి స్పష్టం చేశారు. తొలి దశలో ప్రతీ నియోజకవర్గంలో 500 నుంచి వెయ్యి ఇళ్ల చొప్పున నిర్మించనున్నట్లు తెలిపారు. రెండు, మూడో విడతల్లో మిగిలిన ఇళ్లను నిర్మిస్తామని చెప్పారు. పేదవారి సొంతింటి కలను సాకారం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. నగరంలో లబ్దిదారులపై ప్రతీ ఒక్కరికి ఇళ్లు నిర్మించి ఇస్తామని పొంగులేటి పేర్కొన్నారు. నగరంలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి స్థలాల సేకరణ తుది దశలో ఉందని, అనంతరం టెండర్లను ఆహ్వానించి పనులను ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ప్రతి పేద కుటుంబానికి ఇల్లు" అనే నినాదం, లక్ష్యంతో నిజాయితీగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లను నిర్మించిందని, ప్రతీ నియోజకవర్గంలో 5500 వరకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు పొంగులేటి వివరించారు. పట్టణ ప్రాంతాలతో పాటు హైదరాబాద్‌లో ఎకరా భూమి రూ. 100 కోట్ల నుంచి రూ. 200 కోట్ల వరకు పలుకుతోందని, అయినా సరే పేదల కోసం విలువైన ప్రాంతాల్లో ఇళ్లు నిర్మించి వారి పేరిట పట్టాలు ఇస్తామని మంత్రి తెలిపారు. అయితే నగరంలోని పేదలు ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఎట్టకేలకు ప్రభుత్వం మంజూరు చేయనుడటంతో ఫుల్ ఖుషీ అవుతున్నారు.

# కవిత పార్టీకి బీఆర్ఎస్ బ్రేకులు!

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో మరో ఆసక్తికరమైన రాజకీయ సమరం మొదలైంది. ఒకప్పుడు రాష్ట్ర గమనాన్ని మార్చిన టీఆర్ఎస్ అనే మూడక్షరాల పేరు ఇప్పుడు మళ్లీ తెరపైకి రావడమే కాకుండా, తీవ్ర ఉత్కంఠకు కేంద్ర బిందువుగా మారింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించిన 'తెలంగాణ రక్షణ సేన' పార్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇప్పుడు కేంద్ర ఎన్నికల సంఘం వద్ద అభ్యంతరాల సుడిగుండంలో చిక్కుకుంది. భారత రాష్ట్ర సమితి నుంచి గతేడాది సెప్టెంబరు 2న కవిత సస్పెండ్ అయ్యారు. ఆ తర్వాత కవిత తన రాజకీయ భవిష్యత్తు కోసం సొంతంగా అడుగులు వేశారు. ఈ క్రమంలోనే ఈ ఏడాది ఏప్రిల్ 25న ఆమె అధికారికంగా సరికొత్త ప్రాంతీయ పార్టీని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర హక్కుల పరిరక్షణే ధ్యేయంగా ఈ పార్టీ ఆవిర్భవించిందని ఆమె స్పష్టం చేశారు. పార్టీ రిజిస్ట్రేషన్ కోసం ఈసీఐ నిబంధనల ప్రకారం.. తెలంగాణ ప్రజా జాగృతి, తెలంగాణ జగృతి, తెలంగాణ రక్షణ సేన, తెలంగాణ రాష్ట్ర జగృతి, తెలంగాణ ప్రజా శక్తి అనే ఐదు పేర్లను ప్రతిపాదించగా, అందులో 'తెలంగాణ రక్షణ సేన' పేరును పరిశీలనకు తీసుకుంటూ ఏప్రిల్ 30న ఈసీ ప్రాథమిక ఆమోదం తెలిపింది. ఈ పార్టీకి సంక్షిప్త నామంగా 'ఏఖీూ' అని నిర్ణయించడంతో ఒక్కసారిగా రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి. తెలంగాణ రక్షణ సేన పేరుపై కేంద్ర ఎన్నికల సంఘానికి భారీ ఎత్తున అభ్యంతరాలు వెల్లువెత్తాయి. ఈ పేరును కవిత పార్టీకి కేటాయించవద్దంటూ దాదాపు 600 నుంచి 700 వరకు అభ్యంతరాలు ఈసీకి అందినట్లు సమాచారం. ఈ అభ్యంతరాలలో అత్యధిక భాగం బీఆర్ఎస్ నాయకులు, ముఖ్య శ్రేణులు, వారి అనుచరుల నుంచే వెళ్లినట్లు తెలుస్తోంది. గతంలో కేసీఆర్ నాయకత్వంలోని 'తెలంగాణ రాష్ట్ర సమితి' పేరును 'భారత రాష్ట్ర సమితి' గా మార్చినప్పటికీ, ప్రజల్లో ఇప్పటికీ టీఆర్ఎస్ సెంటిమెంట్ బలంగా ఉంది. ఇప్పుడు అదే సంక్షిప్త నామంతో



కవిత సరికొత్త పార్టీ పెడితే, భవిష్యత్తులో తమ రాజకీయ మనుగడకు, ఓటు బ్యాంకుకు భారీ గండిపడుతుందనే ఆందోళన భారాస నేతల్లో స్పష్టంగా కనిపిస్తోంది. అందుకే ఈ పేరును ఎలాగైనా అడ్డుకోవాలని వారు గట్టిగా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు, ఈ అభ్యంతరాలపై కవిత నేతృత్వంలోని టీఆర్ఎస్ ప్రతినిధులు దీటుగానే స్పందిస్తున్నారు. ఇప్పటికే ఈసీ లేవనెత్తిన పలు ప్రాథమిక అభ్యంతరాలకు తాము లిఖితపూర్వక వివరణ ఇచ్చామని వారు పేర్కొంటున్నారు. మిగిలిన అభ్యంతరాల వివరాలను కూడా తమకు అధికారికంగా పంపితే, వాటికి కూడా చట్టబద్ధమైన సమాధానాలు ఇస్తామని స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘంతో ఈ విషయమై నిరంతరం ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతున్నాయని తెలుస్తోంది. సాంకేతికంగా, చట్టపరంగా తాము సరైన నిబంధనలే పాటించామని కవిత వర్గం చెబుతోంది. త్వరలోనే ఈసీ నుంచి తమకు సానుకూల స్పందన వస్తుందని, 'తెలంగాణ రక్షణ సేన' పేరు అధికారికంగా ఖరారవుతుందని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అభ్యంతరాల తీవ్రత, వాటికి పార్టీ ప్రతినిధులు ఇచ్చే వివరణలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే కేంద్ర ఎన్నికల సంఘం తుది నిర్ణయం తీసుకోనుంది. కవితకు పాత సెంటిమెంట్ కలిసివచ్చి 'టీఆర్ఎస్' పేరు దక్కుతుందా.. లేక బీఆర్ఎస్ వేసిన బ్రేకులతో ఈసీ కొత్త లింకులు పెడుతుందా అన్నది తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.

# పంచాయితీ నేతలకు నిబిన్ సర్జరీ

**హైదరాబాద్ :** తెలంగాణ బీజేపీలో అంతర్గత పరిణామాలు ఒక్కసారిగా వేడెక్కాయి. రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న అధిష్ఠానం.. తప్పులు చేస్తున్న, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నేతలపై కఠినంగా ఉండాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే తెలంగాణలో పర్యటించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పార్టీ ఆఫీస్ బేరర్ల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసినట్లు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతాన్ని విస్మరించి, కేవలం ఆఫీసుల్లో ప్రెస్ మీట్లకే పరిమితమవుతున్న నేతల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. రాష్ట్రంలో ఎవరెవరు ఏం చేస్తున్నారు? ఎవరి వైఖరి ఎలా ఉంది? అనే విషయాలపై హైకమాండ్ వద్ద పూర్తి చిట్టా ఉందని నితిన్ నబీన్ నేరుగానే హెచ్చరించినట్లు సమాచారం. పదవులు వచ్చే వరకు ఒకలా.. వచ్చిన తర్వాత మరోలా వ్యవహరిస్తున్న కొందరు నేతల జాబితా ఇప్పటికే సిద్ధమైందని ఆయన సంకేతాలు ఇచ్చారు. బాధ్యతలు దక్కిన తర్వాత క్షేత్రస్థాయి పర్యటనలు చేయకుండా, ప్రజా సమస్యలను గుర్తించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. తెలంగాణలో ప్రజలు బీజేపీకి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని, అధికారంలోకి వచ్చేందుకు అనుకూల అవకాశాలు ఉన్నాయని.. అలాంటి సువర్ణావకాశాన్ని కొందరు నేతల వైఖరి వల్ల పాడుచేసుకోలేమని ఆయన గట్టిగా హెచ్చరించినట్లు తెలుస్తోంది. గడిచిన ఆరు నెలల కాలంలో ఏ నాయకుడు ఎంతవరకు ప్రజల్లో ఉన్నారు? పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను ఏ మేరకు విజయవంతం చేశారు? అనే అంశాలపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు స్వయంగా ఒక ప్రత్యేక నివేదికను కోరినట్లు విశ్వసనీయ



సమాచారం. ఈ ఆరు నెలల నివేదిక ఆధారంగానే భవిష్యత్తులో నేతల పదవుల కొనసాగింపుపై కీలక నిర్ణయాలు ఉంటాయని ఆయన తేల్చిచెప్పారు. ఎవరెవరు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు, ఎవరెవరు అంటీముట్టనట్లు ఉంటున్నారనే అంశంపై ఇప్పటికే అధిష్టానం ఒక స్పష్టతకు వచ్చింది. పనితీరు మార్చుకోని పక్షంలో, స్వచ్ఛందంగా పదవుల నుంచి తప్పుకోవాలని, లేదంటే అధిష్టానమే కఠిన చర్యలు తీసుకుని రాష్ట్ర కమిటీలో భారీ మార్పులు చేర్పులు చేస్తుందని హెచ్చరించారు. పార్టీలో సొంత అజెండాలు నడుపుతూ, గ్రూపు రాజకీయాలకు తెరలేపుతున్న నేతలపై నితిన్ నబీన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడినట్లు సమాచారం. గ్రూపు రాజకీయాలను ఏమాత్రం సహించే ప్రసక్తే లేదని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత విభేదాలు పక్కనబెట్టి ఉమ్మడిగా పనిచేయాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని గట్టి సంకేతాలు పంపారు. నియోజకవర్గాల్లో పట్టు పెంచుకోకుంటే కఠిన చర్యలు తప్పవని, బాధ్యతలను నిర్లక్ష్యం చేస్తే పదవులను వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలని ఆయన హెచ్చరించడం ఇప్పుడు టీబీజేపీలో తీవ్ర కలకలం రేపుతోంది. ఒకవైపు తెలంగాణలో నితిన్ నబీన్ పర్యటన సాధారణ శ్రేణుల్లో తీవ్ర జోష్ నింపినప్పటికీ, మరోవైపు ఆయన చేసిన హెచ్చరికలు పార్టీలోని కొందరు ముఖ్య నేతలకు, ఆఫీస్ బేరర్లకు ఇబ్బందికరంగా మారాయి. అధికారం చేజిక్కించుకునేందుకు అన్ని అవకాశాలు ఉన్నా, కొందరి తీరువల్ల పార్టీకి నష్టం జరుగుతోందని, అలాంటివాళ్లను దూరం పెట్టక తప్పదని హైకమాండ్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు స్పష్టమవుతోంది. మరి ఇప్పటికైనా ఈ హెచ్చరికలను గుణపాఠంగా తీసుకుని, నితిన్ నబీన్ దిశానిర్దేశాన్ని టీబీజేపీ నేతలు తూచ తప్పకుండా పాటిస్తారా? అంతర్గత విభేదాలను పక్కనబెట్టి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కలిసికట్టుగా కృషిచేస్తారా? లేదా అనేది రాబోయే రోజుల్లో తేలనుంది.

## విద్యార్థులతో పాటు టీచర్లకూ బ్రేక్‌ఫాస్ట్, లంచ్

-మొదటిపేజీ తరువాయి

ఆమోదం లభించింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులు పోషకాహార లోపానికి గురికాకుండా ఉండేందుకు చాలా కాలంగా మధ్యాహ్న భోజన పథకం అమలులో ఉంది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అల్పాహార పథకాన్ని కూడా ప్రవేశపెట్టగా, ఈ విద్యా సంవత్సరం నుంచి జూనియర్ కళాశాలల విద్యార్థులకూ అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించే ఏర్పాట్లు చేసింది. ఇప్పుడు అదే సదుపాయాన్ని విద్యార్థులకు బోధించే సిబ్బందికీ వర్తింపజేయాలని నిర్ణయించడం విశేషంగా మారింది. ఈ నిర్ణయం అమల్లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ఇతర సిబ్బందికి ప్రతిరోజూ ఉచితంగా ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించనున్నారు. దీంతో విద్యాసంస్థల్లో సిబ్బంది ఎక్కువ సమయం అందుబాటులో ఉండటంతో పాటు విద్యార్థులపై మరింత శ్రద్ధ పెట్టేందుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలు స్వాగతిస్తున్నాయి. విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల సంక్షేమానికి ఇది దోహదపడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

## యూరియా యాప్‌తో రైతుల కష్టాలు

-మొదటిపేజీ తరువాయి

యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్న రైతులకు ఎరువులు అందిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా క్షేత్రస్థాయిలో మాత్రం యూరియా సరఫరా సక్రమంగా జరగడంలేదు. కామారెడ్డి జిల్లాలో సొసైటీలు, ప్రైవేటు డీలర్లు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. సహకార సంఘాల్లోనూ యూరియా పక్కదారి పట్టడం అధికారుల డొల్లతనాన్ని బయటపెడుతోంది. బుకింగ్ యాప్‌తో సంబంధం లేకుండా బస్తాలు మాయం అవుతుండడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎరువుల యాప్‌లో భూమి వివరాలు నమోదైన రైతులు యూరియా బుక్ చేసుకుంటున్నారు. బుక్ చేసుకున్న యూరియా 48 గంటల్లోపు తీసుకునే అవకాశం ఉంది. బుక్ చేసిన వెంటనే డీలర్లు, సొసైటీల దగ్గరికి వెళ్తే స్టాక్ లేదనే సమాధానం వినిపిస్తోంది. జుక్కల్ ప్రాంతంలోని ఓ ఎరువుల డీలర్ దగ్గర వందలాది యూరియా బస్తాలు ఉన్నా యాప్‌లో మాత్రం లేనట్లు చూపిస్తోంది. మాచారెడ్డి సొసైటీలో 103 యూరియా బస్తాలు మాయం కావడం చర్చనీయాంశమైంది. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న రైతులు బస్తాల కోసం సొసైటీకి వెళ్లగా స్టాక్ లేదని నిర్వాహకులు చెప్పడం వివాదానికి దారి తీసింది. సొసైటీకి వచ్చిన యూరియా బస్తాలు తెల్లావారేలోగా మాయమవుతున్నాయని రైతులు మండిపడుతున్నారు.

**అడ్డదారిన 103 బస్తాలు ఇచ్చేసిన సోసైటీ ప్రతినిధులు**

ఎరువుల యాప్‌పై అవగాహన లేని రైతులు నరకం చూస్తున్నారు. సొసైటీ అధికారుల తప్పిదాలు, ప్రైవేటు డీలర్ల మాయాజాలంతో వారి ఇబ్బందులు రెట్టింపయ్యాయి. యాప్‌ను ఎత్తివేసి యూరియా పంపిణీ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు మాత్రం ఫర్టిలైజర్ యాప్ ద్వారా పారదర్శకంగా ఎరువుల పంపిణీ జరుగుతోందని చెబుతున్నారు. మాచారెడ్డి సొసైటీలో యూరియా యాప్‌తో సంబంధం లేకుండా 103 బస్తాలు వేరేవారికి ఇవ్వడం వాస్తవమేనని వెల్లడించారు. అవగాహన రాహిత్యంతో విధులు నిర్వహించిన సిబ్బందికి సస్పెండ్ నోటీసులు జారీచేసినట్లు తెలిపారు. యూరియా పక్కదారి పట్టకుండా సకాలంలో అందరికి అందించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. 103 యూరియా బస్తాలను దగ్గర్లో ఉన్నవారికి అమ్మినట్లు గుర్తించడం జరిగింది. బుకింగ్ చేసుకున్న రైతులకు 70 బస్తాలను పంపిణీ చేశాం. నాన్ బుకింగ్? కింద వెళ్లిపోయిన 103 యూరియా బస్తాల వివరాలు సరిగ్గా నమోదు కాలేవు. ఎవరైతే తీసుకున్నారో వారి నుంచి రికవరీ చేయాలని చెప్పడం జరిగింది. పర్మినెంట్ జాబ్ సేల్స్? ఉమెన్? సస్పెండ్ చేయాలని రికమండ్? చేయడం జరిగింది – మోహన్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి

## తెలంగాణ అప్పులపై నేను చెప్పింది తప్పయితే రాజీనామా చేసేందుకు సిద్ధం



-మొదటిపేజీ తరువాయి

ఇంకా బుకాయిస్తున్నారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు నెలకు రూ.6 వేల కోట్లు వడ్డీ కడుతున్నామన్న ఆయన, దీనిపై మాజీ సీఎం కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. అంతకుముందు మంత్రి జూపల్లి కృష్ణారావు గాంధీభవన్?లో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో చేసిన అప్పుపై ఆ పార్టీ నేతలు చెబుతున్నవి పచ్చి అబద్దాలని, వాటిపై చర్చించేందుకు ఈ రోజు తెలంగాణ భవన్‌కు వస్తానని బుధవారం మీడియా సమావేశంలో సవాల్ విసిరారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి అవసరం లేదని తానే స్వయంగా వస్తానని అన్నారు. పదేళ్లు కేసీఆర్ గొప్పగా పరిపాలన చేసి ఉంటే ప్రజలు ప్రభుత్వాన్ని ఎందుకు మార్చారో చెప్పాలని మంత్రి ప్రశ్నించారు. "నిన్న కేటీఆర్ మాట్లాడిన దానిపై మాట్లాడాను. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.3.50 లక్షల కోట్లు మాత్రమే అప్పు చేసిందన్నారు. నేను దానిపై స్పందించి రూ.3.50 లక్షల కోట్లు కాదు రూ.8 లక్షల కోట్లు అని చెప్పాను. దానిని రుజువు చేస్తా లేకపోతే రాజీనామా చేస్తా అని అన్నాను. మీరు కేవలం రూ.3.5 లక్షల కోట్లే అప్పు చేస్తే కేసీఆర్?తో చెప్పించండి. మనకు ఉన్న అప్పులకు నెలకు సుమారుగా రూ.6 వేల కోట్ల వడ్డీ కడుతున్నాం"

**కేసీఆర్ బయటకు వచ్చి చెప్పాలి**

తన మాట అబద్ధమైతే కేసీఆర్‌తో అప్పుల విషయంపై మాట్లాడాలని కోరుతున్నట్లు మంత్రి జూపల్లి తెలిపారు. పదేళ్లపాటు మీరు చేసిన అప్పుల గురించి కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను మీడియాకు చెప్పాలన్న ఆయన బీఆర్ఎస్ చేసిన అప్పు కళ్లకు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజలను ఎల్లకాలం మోసం చేయలేరని పేర్కొన్నారు.

**కార్పొరేషన్ పెట్టి రూ.లక్షల కోట్లు తెచ్చారు**

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల వివరాలపై చర్చకు ఇప్పటికీ సిద్ధంగానే ఉన్నట్లు మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో మొత్తం రూ.7.3 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు. కేవలం ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు కోసం రూ.74 వేల కోట్లు అప్పు చేశారన్న ఆయన వివిధ సంస్థల పేరుతో రూ.లక్షల కోట్లు తీసుకొచ్చారన్నారు. తాను చేసిన వ్యాఖ్యలకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. తాము అప్పులు చేయలేదని కేసీఆర్‌ను చెప్పాలన్న ఆయన తాను చెప్పింది అబద్ధమైతే తన పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమని ప్రకటించారు.

**ఆ డబ్బులను రైతుల నుంచి వసూలు చేస్తారా?**

కార్పొరేషన్ పేరుతో అప్పు చేసి కాళేశ్వరం కట్టామని చెబుతున్నారని దానికి చేసిన అప్పును రైతుల నుంచి వసూలు చేస్తారా? అని మంత్రి జూపల్లి ప్రశ్నించారు. ఒక్కో రైతు నుంచి రూ.20 లక్షలు వసూలు చేస్తారా? అని ధ్వజమెత్తారు. తాను చెప్పిన అంకెలు తప్పయితే రాజీనామా చేసేందుకు సిద్ధమన్నారు.

## సంపాదకీయం

# అటు మణిపూర్.. ఇటు బెంగాల్

మణిపూర్ సమస్య గత మూడేళ్లుగా జాతీయ చర్చల్లో ముందు వరుసలో ఉంది. మీడియా దానిని విస్తృతంగా కవర్ చేసి, కేంద్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వాన్ని దోషిగా చూపించేందుకు అనేక కోణాల నుంచి ప్రచారం చేసింది. అయితే ఇప్పుడు ఆ ప్రస్తావన దాదాపు మాయమైంది. ఇది యాదృచ్ఛికం కాదు. భద్రతా దళాలు నిరంతరంగా ఉగ్రవాద ఏరివేత కార్యకలాపాలు నిర్వహిస్తుంటే, మీడియా ఆ సాధనలను నిశ్శబ్దంగా వదిలేసింది. ఇది మీడియా కవరేజ్‌లో ఉన్న ఎంపికాత్మక విధానాన్ని స్పష్టం చేస్తుంది.మొదట్లో మణిపూర్‌లో జరిగిన హింసాత్మక సంఘటనలు, జాతి ఉద్రిక్తతలు, స్థానభ్రంశం చెందిన కుటుంబాల కథనాలు రోజూ మీడియాలో నిండి ఉండేవి. కేంద్ర ప్రభుత్వం త్వరగా చర్యలు తీసుకోలేదని, శాంతి ప్రక్రియ విఫలమైందని విమర్శలు వెల్లువెత్తాయి. ఇది రాజకీయ వ్యూహంగా మారి, ప్రభుత్వాన్ని దోషిగా చూపించేందుకు ఉపయోగపడింది. ఇప్పుడు పరిస్థితి మారింది. భద్రతా దళాలు సమర్థవంతంగా పని చేస్తున్నప్పటికీ, ఆ వార్తలు ప్రధాన మీడియాలో కనిపించడం లేదు. ఇది "వార్తలు ఎప్పుడు ముఖ్యం అవుతాయి?" అనే ప్రశ్నను లేవనెత్తుతుంది. హింస తగ్గినప్పుడు లేదా ప్రభుత్వం సానుకూల చర్యలు తీసుకున్నప్పుడు కవరేజ్ తగ్గడం సాధారణం కాదు. ఇది మీడియా యొక్క ఎంపికాత్మక విధానాన్ని, రాజకీయ వ్యూహాలను ప్రతిబింబిస్తుంది.మణిపూర్‌లో ఉగ్రవాద ఏరివేత పూర్తి స్థాయిలో కొనసాగుతోంది. ఇటీవల మణిపూర్ పోలీస్, కేంద్ర సాయుధ బలగాలు (సీఆర్పీఎఫ్, కోబ్రా, ఆర్ఏఎఫ్, అస్సాం రైఫిల్స్) కలిసి ఇంఫాల్ ఈస్ట్, ఇంఫాల్ వెస్ట్, కాక్‌చింగ్, బిష్ణుపూర్ తదితర ప్రాంతాల్లో ఉగ్రవాదుల హైడౌట్లపై దాడులు, శోధన కార్యకలాపాలు నిర్వహించాయి. ఈ ఆపరేషన్లలో 86 ఆయుధాలు, భారీ మొత్తంలో పేలుడు పదార్థాలు, యుద్ధ సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. ఇది ఉగ్రవాదుల సామర్థ్యాన్ని గణనీయంగా దెబ్బతీసే చర్య. ఇటువంటి ఆపరేషన్లు కేవలం ఒక్కసారి కాక, నిరంతరంగా జరుగుతున్నాయి. ఇవి రాష్ట్రంలో శాంతి, భద్రతను పునరుద్ధరించేందుకు కీలకం. ఇంతటి సాధనలు ఉన్నప్పటికీ మీడియా దృష్టి మరలలేదు.ఉగ్రవాదులు ఇంకా మణిపూర్ వాసులను భయపెట్టడం, అశాంతి సృష్టించడం కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా కుకీ సముదాయం మీద దాడులు, బెదిరింపులు నివేదించబడుతున్నాయి. ఇది రాష్ట్రంలోని సాధారణ ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తోంది. ఉగ్రవాదులు ఆయుధాలు, పేలుడు పదార్థాలు దాచి ఉంచడం, దాడులు చేయడం ద్వారా శాంతి ప్రక్రియకు అడ్డంకి కలిగిస్తున్నారు. భద్రతా దళాలు ఈ ముప్పును తట్టుకోవడానికి, ఉగ్రవాదులను నిర్మూలించడానికి నిరంతరం కృషి చేస్తున్నాయి. కానీ ఇది ఒక్కటే సరిపోదు. రాజకీయ సంవాదం, సమన్వయం కూడా అవసరం.మణిపూర్ సమస్య మూలాలు జాతి ఉద్రిక్తతలు, భూమి, ఎస్టీ హోదా వంటి సమస్యలలో ఉన్నాయి. రెండు వర్గాల మధ్య హింస జరిగింది. దీనిలో ఉగ్రవాద సంస్థలు రెండు వైపుల నుంచి కూడా పాల్గొన్నాయి. కేంద్ర ప్రభుత్వం భద్రతా బలగాలను మోహరించి, ఆపరేషన్లు నిర్వహించడం ద్వారా పరిస్థితిని నియంత్రించేందుకు ప్రయత్నిస్తోంది. ఇటీవలి ఆయుధ స్వాధీనాలు ఈ ప్రయత్నాల సాఫల్యాన్ని చూపుతున్నాయి. మరోవైపు, మీడియా ప్రారంభంలో హింసను, ప్రభుత్వ వైఫల్యాలను హైలైట్ చేసింది. ఇప్పుడు భద్రతా దళాల సాధనలు, ఉగ్రవాదులపై ఏరివేతలు జరుగుతున్నప్పటికీ నిశ్శబ్దం పాటిస్తోంది. నిజమైన శాంతి కోసం భద్రతా చర్యలతో పాటు రాజకీయ పరిష్కారం, ఇరు వర్గాల మధ్య విశ్వాసం పెంపు అవసరం. మణిపూర్‌లో శాంతి సాధించడం సులభం కాదు. కానీ భద్రతా దళాలు నిరంతరం కృషి చేస్తున్నాయి. మరో వైపు శ్చిమ బెంగాల్‌లో మే నెలలో బాధ్యతలు స్వీకరించిన సువేందు అధికారి రెండు నెలల్లోనే సరిహద్దు భద్రత, చొరబాటుదారుల సమస్యపై దృష్టి సారించారు. రాష్ట్రంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న ఒక సంక్లిష్ట సమస్య పరిష్కారానికి కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. బంగ్లాదేశ్ నుంచి వచ్చే అక్రమ వలసలను అరికట్టడం, ఇప్పటికే ఉన్నవారిని గుర్తించి తరలించడం ఈ చర్యల్లో ముఖ్యాంశాలు.బంగ్లాదేశ్ సరిహద్దులో బీఎస్ఎఫ్ బలగాలు బలోపేతం చేయడం, 50 కిలోమీటర్ల పరిధిలో వారికి మరిన్ని అధికారాలు ఇవ్వడం, అవసరమైతే కాల్పులకు అనుమతి ఇవ్వడం వంటి నిర్ణయాలు తీసుకున్నారు. దీంతో బంగ్లాదేశ్ బార్డర్ గార్డ్స్ నుంచి వచ్చే ప్రయత్నాలను బీఎస్ఎఫ్ సమర్థవంతంగా అడ్డుకుంటోంది. ప్రభుత్వ వాదన ప్రకారం చొరబాట్లు గణనీయంగా తగ్గాయి. అదనంగా బీఎస్ఎఫ్‌కు 142 ఎకరాల భూమి కేటాయించడం, ఫెన్సింగ్ పనులు ప్రారంభించడం వంటి అంశాలు సరిహద్దు భద్రతను మరింత బలోపేతం చేస్తున్నాయి. త్రిపురలో ఇప్పటికే ఫెన్సింగ్ జరుగుతుండగా, బెంగాల్‌లో కూడా ఇలాంటి చర్యలు వేగవంతం అవుతున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా ఈ సమస్యపై సడలింపు చూపిందని, అధికారులు కూడా నిర్లక్ష్యం చేశారని విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు ఈ విధానం మారింది. సంక్షేమ పథకాలు నిజమైన పౌరులకు మాత్రమే అందేలా చూస్తున్నారు. నకిలీ పత్రాలు సృష్టించే నెట్‌వర్క్‌లను ఛేదించడం, ఉగ్రవాద సంబంధాలను గుర్తించడం వంటి చర్యలు కూడా భాగం. ఈ చర్యలు సరిహద్దు రాష్ట్రాలలో భద్రతను మెరుగుపరచడానికి, వనరులను స్థానికులకు మళ్లించడానికి ఉద్దేశించినవి. అస్సాం, త్రిపురలో ఇప్పటికే ఇలాంటి ఏరివేతలు జరుగుతున్న నేపథ్యంలో బెంగాల్‌లో కూడా వేగం పుంజుకుంది. బంగ్లాదేశ్ వైపు నుంచి హెచ్చరికలు కూడా ఉన్నాయి.మొత్తంమీద, భద్రతా దృక్పథం నుంచి ఇది సానుకూల మార్పుగా కనిపిస్తోంది. అయితే విజయం సాధించాలంటే న్యాయబద్ధమైన ధృవీకరణ, దౌత్య సంబంధాలు, స్థానికుల మద్దతు అవసరం. ఇలాంటి విధానాలు ఇతర సరిహద్దు రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా మారవచ్చు, కానీ అమలులో సమతుల్యత ముఖ్యం.

# బీజేపీలో నెక్స్ జన్ లీడర్ షిప్

**న్యూఢిల్లీ :** భారతీయ జనతా పార్టీ లో ఊహించని రీతిలో సమూల ప్రక్షాళనకు తెరలేచింది. కేవలం కేంద్ర మంత్రి వర్గంలోనే కాదు.. అటు పార్టీ సంస్థాగత నిర్మాణంలోనూ పెను మార్పులు తీసుకురావాలని ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల ద్వయం గట్టి పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ప్రధాని మోదీ, అమిత్ షాల తర్వాత ఢిల్లీ బీజేపీలో అత్యంత శక్తివంతమైన చక్రం తిప్పుతున్న జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ ను ప్రస్తుత బాధ్యతల నుంచి పక్కన పెట్టే ఆలోచనలో అధిష్ఠానం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సుదీర్ఘ కాలంగా పార్టీ అంతర్గత వ్యవహారాలను, టికెట్ల కేటాయింపులను, ఎన్నికల వ్యూహాలను శాసిస్తున్న ఆయనను తిరిగి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాతృ సంస్థకు పంపేందుకు తెరవెనుక ముమ్మర కసరత్తు జరుగుతోందని ఢిల్లీ రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.బీఎల్ సంతోష్ ను మార్చడం కేవలం ఒక వ్యక్తిని మార్చడం కాదు, ఇది రాబోయే 15-20 ఏళ్ల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బీజేపీ వేస్తున్న ఒక చారిత్రాత్మక అడుగు. ప్రస్తుతం 70 ఏళ్ల వయస్సుకు చేరువవుతున్న సీనియర్ నేతల స్థానంలో, సాంకేతికతపై పట్టు ఉండి, మారుతున్న యువ భారతదేశ ఓటర్ల నాడిని పట్టుకోగల నెక్స్ట్ జనరేషన్ లీడర్లను కీలక స్థానాల్లో కూర్చోబెట్టాలని మోదీ-షా భావిస్తున్నారు. పార్టీని తదుపరి తరానికి సజావుగా పాస్ చేసే ప్రక్రియలో భాగంగానే ఈ సంస్థాగత శస్త్రచికిత్సకు శ్రీకారం చుట్టారని ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయపడుతున్నారు. ఆర్ఎస్ఎస్ ప్రచారక్ కోటా నుండి వచ్చి బీజేపీ జాతీయ సంఘటనా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన బీఎల్ సంతోష్.. పార్టీలో అత్యంత కఠినమైన నిర్ణయాలు తీసుకునే వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. అయితే, గత కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో యడియూరప్ప లాంటి మాస్ లీడర్లను కాదని ఆయన అనుసరించిన కొన్ని క్షేత్రస్థాయి వ్యూహాలు పార్టీని ఘోరంగా దెబ్బతీశాయనే అసంతృప్తి అధిష్ఠానంలో బలంగా నాటుకుపోయింది. సౌత్ ఇండియాలో బిగ్గెస్ట్ గేట్‌వే అయిన కర్ణాటకను చేజార్చుకోవడం, అలాగే కొన్ని ఉత్తరాది రాష్ట్రాలలో టికెట్ల పంపిణీలో లోపాలు ఉండటం వల్లే పార్టీ ఆశించిన మెజారిటీని సొంతంగా సాధించలేకపోయిందనే ఇంటెలిజెన్స్ నివేదికలు మోదీ-షాల



కు చేరినట్లు తెలుస్తోంది. దీంతో ఆర్గనైజేషనల్ స్ట్రక్చర్‌లో సరికొత్త రక్తాన్ని ఎక్కించక తప్పదని ఢిల్లీ పెద్దలు డిసైడ్ అయ్యారు. బీజేపీ లేదా సంఘ్ పరివార్ వ్యూహాల్లో జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి పదవి అత్యంత శక్తివంతమైనది. ఈ స్థానంలో ఉన్న వ్యక్తి నేరుగా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి, బీజేపీ అధినాయకత్వానికి మధ్య ఒక బలమైన వంతెనలా పనిచేస్తారు. పార్టీ జాతీయ అధ్యక్షుడి కంటే కూడా అంతర్గత నియామకాలు, క్రమశిక్షణ చర్యలు, రాష్ట్రాల ఇన్‌ఛార్జ్‌ల నివేదికలపై ఈ పదవిలో ఉన్న వ్యక్తికే ఎక్కువ పట్టు ఉంటుంది. గతంలో కుశభావ్ ఠాక్రే, ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా, ఆ తర్వాత సంజయ్ జోషి, రామ్ లాల్ వంటి దిగ్గజాలు పనిచేసిన ఈ స్థానంలో మార్పు జరుగుతోందంటే.. పార్టీ సిద్ధాంత పరంగా, శైలి పరంగా చాలా పెద్ద మలుపు తిరగబోతోందని అర్థం. ఇటీవలి కాలంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ తదితర ప్రముఖులు చేసిన కొన్ని వ్యాఖ్యలు, బీజేపీ అంతర్గత అంశాలపై విమర్శలు చేశారు. క్షేత్రస్థాయిలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు , బీజేపీ నేతల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపించింది. బీఎల్ సంతోష్ హయాంలో సంఘ్‌కు, పార్టీకి మధ్య ఒక విధమైన కోల్డ్ వార్ నడిచిందనే ప్రచారం కూడా ఉంది. ఇప్పుడు సంతోష్‌ను తిరిగి ఆర్ఎస్ఎస్‌కు పంపి, ఇరు వర్గాలకు ఆమోదయోగ్యుడైన సరికొత్త, సౌమ్యుడైన వ్యూహకర్తను ఆ స్థానంలో పెట్టడం ద్వారా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలను మళ్లీ ఎన్నికల పోరాటాల్లో యాక్టివ్ చేయాలని మోదీ భావిస్తున్నారు. మొత్తానికి మోదీ 3.0 ప్రభుత్వ హయాంలో అటు కేబినెట్, ఇటు పార్టీ ఐడెంటిటీని పూర్తిగా మార్చేసే లాంగ్ టర్మ్ ప్లాన్ అమలవుతోంది కీలకమైన ప్రధాన కార్యదర్శుల మార్పుల ద్వారా సరికొత్త టీమ్ మోదీ రూపుదిద్దుకోనుంది. పాత సంకెళ్లను తెంచుకుని, కేవలం పనితీరు, గెలుపు గుర్రాలకే ప్రాధాన్యత ఇస్తూ బీజేపీ చేయబోతున్న ఈ మహా ప్రక్షాళన.. మిగిలిన రాజకీయ పార్టీలకు కూడా ఒక పెద్ద సంకేతాన్ని పంపుతోంది.

## కలకలం రేపుతున్న కుట్ర ఆరోపణలు

# టీవీకే ఎమ్మెల్యేలకు 35 కోట్ల ఆఫర్

**చెన్నై :** ఏప్రిల్‌లో జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో దళపతి విజయ్ నేతృత్వంలోని టీవీకే 108 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. వివిధ పార్టీల మద్దతుతో ఆయన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు. అయితే, సర్కారు ఏర్పడిన రెండు నెలల్లోనే ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర జరిగిందనే వార్త సంచలనంగా మారింది. టీవీకే పార్టీకి చెందిన 15 మంది ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టే ప్రయత్నాలు చేశారనేది ప్రధాన ఆరోపణ. టీవీకే ఎమ్మెల్యే ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదుచేసి.. ముగ్గుర్ని అరెస్ట్ చేశారు.తమిళనాడు రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. దళపతి జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (౧ఎఐ) సర్కారును కూల్చేందుకు చేసిన కుట్రను తమిళనాడు నిఘా, పోలీస్ యంత్రాంగం భగ్నం చేసింది. టీవీకేకు చెందిన 15 మంది ఎమ్మెల్యేలతో బేరసారాలు సాగించి, వారిని ప్రలోబ పెట్టిన ప్రముఖ కన్సల్టెన్సీ సంస్థ ఉన్నతాధికారితో పాటు ముగ్గుర్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు 15 మంది టీవీకే ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించడానికి కుట్ర జరిగిందనే ఆరోపణలు ఉన్నాయి.టీవీకే ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు అధికారులు విచారణ చేపట్టి ఓ కన్సల్టెన్సీ సంస్థ ఉద్యోగిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో డీఎంకే ఎమ్మెల్యే, మాజీ మంత్రి సెంథిల్ బాలాజీకి సంబంధాలున్నట్లు అధికారులు గుర్తించారు. ఆ తర్వాత మరో ఇద్దరిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. చెన్నైలో ఒకర్ని అరెస్టు చేయగా, మిగతా ఇద్దరిని కరూర్‌లో అదుపులోకి తీసుకున్నారు. కుట్ర, దాని విస్తృత నెట్‌వర్క్‌పై అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు. ఉత్తంగరై టీవీకే ఎమ్మెల్యే ఎన్ ఎలయరాజా చెన్నై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. తమిళనాడు అసెంబ్లీ స్పీకర్ జేసీడీ ప్రభాకర్‌పై అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా కన్సల్టెన్సీ సంస్థ ఐపీడీఎస్‌కు చెందిన ఓ వ్యక్తి తనకు రూ.35 కోట్లు ఇచ్చారని ఆయన ఆరోపిం చారు. తర్వాత తనను బెదిరించారని, దీనిపై ఎవరితోనూ చర్చించవద్దని చెప్పారని ఎమ్మెల్యే ఆరోపించారు. అరెస్టైన ముగ్గురిలో ఒకరు సెంథిల్ బాలాజీ, అతడి సోదరుడు అశోక్‌కు సన్నిహితుడని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.ఈ పరిణామానికి ముందు డీఎంకే అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ మాట్లాడుతూ.. "త్వరలోనే టీవీకే ప్రభుత్వం కూలిపోతుందని, తమిళనాడులో ముందస్తు ఎన్నికలు రావడం ఖాయం" అంటూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. డీఎంకే వ్యూహాత్మకంగానే విజయ్ ప్రభుత్వంపై కుట్రకు తెరలేపిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ వ్యవహారంపై అధికార టీవీకే, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. తమిళనాడు మంత్రి సీటీ నిర్మల్‌కుమార్ డీఎంకేపై విరుచుకుపడ్డారు. "సెంథిల్ బాలాజీతో నేరుగా సంబంధం ఉన్న వ్యక్తులు, అలాగే 'కరూర్ గ్యాంగ్'కు ఇందులో ప్రత్యక్ష పాత్ర ఉంది... పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.. ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరినీ అరెస్టు చేయాలి. ఇలాంటి నీచ కార్యకలాపాలకు ముగింపు పలకాలి"అని కుమార్ అన్నారు.తమ ప్రభుత్వాన్ని కూల్చేందుకు అన్నాడీఎంకే అధినేత ఎడప్పాడి పళనిస్వామితో డీఎంకే కుమ్మక్కయ్యిందని మంత్రి ఆరోపించారు. పలువురు టీవీకే ఎమ్మెల్యేలకు ఫిరాయింపుల కోసం డబ్బులు ఆఫర్ చేశారని ఆరోపించారు. "ఈపీఎస్ తదితరులు దొంగదారిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించారు... ఈరోజు దాని స్వరూపాన్ని మనం చూస్తున్నాం. ఎంకే స్టాలిన్, ఉదయనిధి ఆదేశాల మేరకు సెంథిల్ బాలాజీ వంటి డీఎంకే కీలక వ్యక్తులు మా ఎమ్మెల్యేలను సంప్రదిస్తున్నారు. వారికి రూ.10 కోట్లు, 20 కోట్లు ఇస్తామని ఆఫర్ చేశారు" అని మంత్రి కుమార్ మండి పడ్డారు. అయితే, ఈ ఆరోపణలను డీఎంకే తోసిపుచ్చింది. టీవీకే కట్టుకథలు అల్లుతోందని ఎదురుదాడి చేసింది. దర్యాప్తు వివరాలను టీవీకే లీక్ చేసిందని డీఎంకే ఆరోపించింది. "కేవలం దర్యాప్తు వివరాలను లీక్ చేయడం ద్వారా ప్రజల్లో ఒక అభిప్రాయాన్ని సృష్టించాలని భావిస్తుంది. వారి ఆరోపణలు నిజం కాదని, కేవలం కల్పిత కథనాన్ని మాత్రమే సృష్టించడమే వారి ఉద్దేశమని ఇది స్పష్టం చేస్తోంది" అని డీఎంకే అధికార ప్రతినిధి శరవణన్ అన్నారు. ఒకవేళ, ఆధారాలుంటే సెంథిల్ బాలాజీని టీవీకే ప్రభుత్వం అరెస్ట్ చేయాలని ఆయన సవాల్ చేశారు

# ట్రంప్‌కు మళ్లీ భంగపాటు

చరిత్ర తెలుసుకోకుండా, తన పరిమితులేమిటో గ్రహించ కుండా ఎడాపెడా తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ఆ దేశ సుప్రీంకోర్టు నుంచి మరోసారి చుక్కెదురైంది. అమెరికా గడ్డపై జన్మించినంత మాత్రాన పౌరసత్వం ఇవ్వటం కుదరదంటూ నిరుడు జనవరిలో ట్రంప్ తీసుకొచ్చిన కార్యనిర్వాహక ఉత్తర్వును మంగళవారం కొట్టేస్తూ, 6--3 మెజారిటీతో దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. తన ఉత్తర్వును ట్రంప్ చాలా ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. అందుకే ఈ కేసు వాద ప్రతివాదాల సమయంలో స్వయంగా హాజరయ్యా రు. ఒక అమెరికా అధ్యక్షుడు ఇలా రావటం ఇదే తొలిసారి. తమ తప్పుడు నిర్ణయాలవల్ల దేశంలో అస్తవ్యస్థ స్థితిగతులు ఏర్పడినప్పుడు జనం దృష్టి మళ్లించేందుకు లేదా మిన్ను విరిగి మీద పడే అతి గొప్ప చర్యలు తీసుకుంటున్న అభిప్రాయం వారిలో కలిగించేందుకు ఎక్కడైనా ఇలాగే వ్యవహరిస్తారు. అలాంటివారిలో అగ్రగణ్యుడు ట్రంప్. నిజానికి సుప్రీంకోర్టులో రిపబ్లికన్‌లవైపు మొగ్గుచూపే న్యాయమూర్తుల సంఖ్య అధికం గానే ఉంది. కనుకనే అధ్యక్షుడి కార్యనిర్వాహక అధికార పరిధిని దాటుతూ తీసుకుంటున్న పలు నిర్ణయాలకు అనుకూ లంగా ఈ రెండేళ్లలోనూ తీర్పులు వెలువడ్డాయి. అయితే అనేక దేశాలపై అధిక సుంకాల విధింపు, ఇప్పుడు జన్మతః పౌరసత్వం అంశాల్లో మాత్రం ఆయన నిర్ణయాలతో సుప్రీం కోర్టు ఏకీభవించలేక పోయింది. ఇది భవిష్యత్తులో అనేకానేక సమస్యలకు దారి తీస్తుందని గ్రహించింది. ట్రంప్ రెండో ఏలుబడి మొదలయ్యాక న్యాయమూర్తులకు పనిభారం బాగా పెరిగింది. అందుకే హేతుబద్ధత లేకుండా, బహిరంగ విచారణైనా జరపకుండా వారు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్న ఉదంతాలున్నాయి. అక్రమ వలసల పేరుచెప్పి జాతి, భాష వంటి కారణాలతో వ్యక్తుల్ని లక్ష్యంగా చేసుకుని భయభ్రాంతులకు గురిచేస్తూ వందలమంది భద్రతా బలగాలు విరుచుకుపడటం, అరెస్టులు చేయటం వగైరాలను సుప్రీం కోర్టు నిర్మొహమాటంగా సమర్థించింది. ఆరోగ్య సంరక్షణ గ్రాంట్లపై కోత విధించటం, జాతి, లింగపరమైన మైనారిటీల విషయంలో తీసుకున్న నిర్ణయాలకూ న్యాయమూ ర్తులు మద్దతుపలకటం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆసియాలో మనతో సహా పలు దేశాల్లోనూ... యూరప్, ఆఫ్రికా ఖండ దేశాల్లోనూ జన్మతః పౌరసత్వం ఇవ్వరు. అయితే అమెరికాలో కొన్ని చారిత్రక కారణాలవల్ల ఇందుకు సంబంధించి రాజ్యాంగంలో ఆర్టికల్ 14 పొందుపరిచారు. అమెరికా వలసవచ్చిన వారి తోనే నిర్మాణమైంది. అంతర్యుద్ధం ముగిసి, బానిసత్వం రద్దుకావటం వంటి పరిణామా లతో 1857లో నల్లజాతీయులు అమెరికా పౌరులు కాలేరంటూ సుప్రీంకోర్టు తీర్పు నిచ్చింది. నల్లజాతీయుల్ని పీల్చిపిప్పిచేసి సంపద పెంచుకున్న అమెరికా ఇంత కృతఘ్న తతో ఉండటాన్ని ప్రశ్నిస్తూ ఆందోళనలు జరిగాక 1868లో ఈ 14వ రాజ్యాంగ సవరణ తెచ్చారు. నల్లజాతికి చెందిన మాజీ బానిసలు, వారికి పుట్టిన సంతానం దేశ పౌరులే అవుతారని ఈ సవరణ స్పష్టం చేసింది. చైనా వలస కుటుంబానికి ఇది వర్తించబోదని ప్రభుత్వం నిరాకరించినప్పుడు అమెరికాలో జన్మించిన ప్రతి ఒక్కరూ ఇక్కడి పౌరులే అవుతారని 1898లో సుప్రీంకోర్టు తెలియజేసింది. ట్రంప్ ఉత్తర్వు ఏడాదిన్నరగా లక్షలాదిమందిని అనిశ్చితిలో పడేసింది. రెండేళ్ల క్రితం అమెరికా సెన్సెస్ బ్యూరో దేశంలో 52 లక్షలమంది భారతీయులున్నారని చెప్పింది. నిరుడు వెలువడిన లెక్క ప్రకారం హెచ్--1బీ వీసాలున్నవారిలో 71 శాతం మంది భారతీయులే. వీరందరికీ తాజా తీర్పు ఊరటనిస్తుంది. అయితే గ్రీన్‌కార్డుకు దరఖాస్తుచేసి ఎదురుచూస్తున్నవారికి ఈ తీర్పువల్ల ఉపశమనం దొరకదు. అక్కడ జన్మించినవారి పిల్లలు దేశ పౌరులుగా మారినా, తల్లిదండ్రులకు ఎదురుచూ పులు తప్పవు. తమ వీసా దరఖాస్తుల్లో అబద్ధం చెప్పి దేశంలో ప్రవేశించినవారి ఆచూకీ తెలుసుకోవటం, వారిపై ప్రాసిక్యూ షన్ చర్యలు ప్రారంభించటం తమ ప్రాధాన్యతంటూ అమెరికా న్యాయశాఖ చెప్పటం సహజంగానే గుబులు రేపుతోంది. తీర్పు వెలువడ్డాక కూడా కొత్తగా చట్టం తీసుకొస్తానంటూ ట్రంప్ చెప్పటం ఆయన మొండివైఖరికి నిదర్శనం. ఇప్పటికైనా వివేకంతో మెలగటం, అసలైన సమస్యలపై దృష్టి

# ఆర్ ఎఫ్ సి ఎల్ జూన్ 2026 ఉత్పత్తిని ప్రకటించిన యాజమాన్యం

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని జులై2**

గురువారం రోజున విలేకరుల సమావేశంలో ఆర్ ఎఫ్ సి ఎల్ రామగుండం యూనిట్ 2021 మార్చి 22న వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించిందని . ప్రస్తుతం ఈ ప్లాంట్లో ఉత్పత్తి అవుతున్న వేపపూత (నీమ్ కోటెడ్) యూరియాను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఛత్తీస్గఢ్ మరియు మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నామని,జూన్––2026లో ఆర్ఎఫ్సీఎల్ ప్లాంట్ మొత్తం 94,849 మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేయగా,97,094.70 మెట్రిక్ టన్నుల యూరియాను వివిధ రాష్ట్రాలకు సరఫరా చేసింది.ఇందులో:తెలంగాణకు 48,675.33 మెట్రిక్ టన్నులు,ఆంధ్రప్రదేశ్11,308.23 మెట్రిక్ టన్నులు,

కర్ణాటకకు 28,338.66 మెట్రిక్ టన్నులు,

తమిళనాడుకు 5,655.60 మెట్రిక్ టన్నులు,

మహారాష్ట్రకు 3,116.88 మెట్రిక్ టన్నులు సరఫరా . చేయబడిందనిఈ సందర్భంగా ఆర్ఎఫ్సీఎల్ యూనిట్ హెడ్ ఎస్. కె. జిందాల్ వెల్లడించారు. జూన్––2026లో విజయవంతంగా ఉత్పత్తి మరియు సరఫరా లక్ష్యాలను సాధించడంలో కీలక పాత్ర పోషించిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులు అందరికీ అభినందనలు తెలిపారు. అలాగే సంస్థకు నిరంతరం సహకారం అందిస్తున్న కేంద్ర రసాయనాలు మరియు ఎరువుల మంత్రిత్వ శాఖకు, రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగంలోని అధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐ పి ఎస్ కల్వకుర్తి సబ్ డివిజన్ పరిధిలోని కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను సూచించారు. స్టేషన్‌కు వచ్చే బాధితులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని, వారు ఇచ్చే ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి,పారదర్శక విచారణ ద్వారా సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. డయల్ 112 ద్వారా వచ్చే కాల్స్ పై త్వరితగతిన స్పందిస్తూ, బాధితులకు సకాలంలో సహాయం అందించాలని బ్లూ కోర్ట్ సిబ్బందికి సూచించారు.అలాగే స్థానిక రౌడీషీటర్ల వివరాలను అడిగి తెలుసుకొని వారి కదలికలపై నిరంతర నిఘా మరియు పర్యవేక్షణ ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయిలో విధులు నిర్వర్తించే విలేజ్ పోలీస్ ఆఫీసర్లు తమ పరిధిలోని గ్రామాల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్, సైబర్ క్రైమ్ వారియర్, సీసీటీవీ ఇంచార్జ్ మరియు ఇతర సిబ్బంది పనితీరును సమీక్షించి వారి విధులకు సంబంధించిన పలు సూచనలు చేశారు. స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకుంటూ, ఎలాంటి కేసులు పెండింగ్‌లో ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎస్సై కురుమూర్తిని ఆదేశించారు. ఈ తనిఖీలో పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల భద్రత, సిబ్బంది కనబరిచిన క్రమశిక్షణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసు వ్యవస్థ మరింత బలోపేతంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఆకాంక్షించారు.



# బీసీ జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో కళాశాలల బంధు విజయవంతం

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

నేడు రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం మరియు బీసీ జేఏసీ పిలుపుమేరకు కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తి పట్టణంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక కల్వకుర్తి ఇంటర్ కళాశాలలో మరియు డిగ్రీ కళాశాలను విజయవంతంగా బందు చేయడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు విడుదల చేయడంతో పాటు జీవో నెంబర్ 7 ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు బకాయిలు పేరుకుపోవడం వల్ల కళాశాల యజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడంలో ఇబ్బందులకు గురిచేయడం వల్ల విద్యార్థులు పై చదువులకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు.దానితోపాటు చాలా వరకు విద్యార్థులు రాష్ట్రంలో ప్రభుత్వం నుండి అందే స్కాలర్షిప్ లతో చదువుకునే వారు ఉంటారు వారికి రాష్ట్రప్రభుత్వం నుంచి సమయానికి స్కాలర్షిప్స్ రాక మధ్యలోనే విద్యను ఆపేసే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేసారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యాశాఖ పైన చిత్తశుద్ధి ఉంటే కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తుకి భరోసా నింపాలని బీసీ జేఏసీ కల్వకుర్తి డిమాండ్ చేసింది.అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలను కాపాడవలసిన బాధ్యత ఉన్న రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను తగ్గిస్తానని చెప్పడం సరైనది కాదని, వెంటనే రాష్ట్రంలో మెగా డీఎస్సి ని నిర్వహించాలి, గురుకుల పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యావ్యవస్థని పటిష్టం చేయాలని బీసీ జేఏసీ కల్వకుర్తి తరపున రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి అధ్యక్షులు మేకల రాజేందర్,బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గొడుగు భాను చందర్,సురేష్ మోడీ,దారమోని గణేష్,ఇస్లావత్ శివ నాయక్, శ్రీకాంత్,నవీన్, బి శివ,సామ్రాట్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# యూనియన్ బ్యాంకు స్వయం ఉపాధి శిక్షణ సంస్థ' అవగాహన సదస్సు

**అగ్నిధార న్యూస్ ?సిద్దిపేట జిల్లా**

జగదేవపూర్ మండలం వెంకటాపూర్ బి. జి గ్రామంలో సిద్దిపేట యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ రాసేటి ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు, యువతకు ఉచిత శిక్షణ కోర్సులపై అవగాహన కార్యక్రమం గ్రామ సర్పంచ్ సహకారంతో నిర్వహించారు.సిద్దిపేట జిల్లా గ్రామీణ ప్రాంతానికి చెందిన 19 నుండి 50 సంవత్సరాల లోపు మహిళలు, పురుషులు, యువ రైతులు అర్హులు.ఎంపికైన అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు హాస్టల్, భోజనం, టీ, టిఫిన్, యూనిఫాం మరియు కోర్స్ మెటీరియల్ పూర్తిగా ఉచితంగా అందిస్తారు. ప్రతి బ్యాచ్‌కు 35 మందికి అవకాశం ఉంటుంది. కోర్సుతో పాటు బేసిక్ ఇంగ్లీష్, కంప్యూటర్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, బిజినెస్ మేనేజ్మెంట్ తరగతులు నిర్వహిస్తారు. శిక్షణ పూర్తికాగానే సర్టిఫికేట్ అందించి, బ్యాంకు లోన్ల కొరకు సహకారం అందిస్తారు.?అందుబాటులో ఉన్న కోర్సులు: ?పురుషులకు: సెల్ ఫోన్ రిపేరింగ్, ఫోటోగ్రఫీ–వీడియోగ్రఫీ, ఏసీ రెఫ్రిజిరేటర్ రిపేర్, సీసీటీవీ కెమెరా రిపేర్, టూ వీలర్ మెకానిజం, కంప్యూటర్ డీటీపీ , ట్యాలీ. ?మహిళలకు: మగ్గం వర్క్, బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్, టైలరింగ్, జ్యూట్ బ్యాగుల తయారీ, కంప్యూటర్ డీటీపీ ట్యాలీ.త్వరలోనే ఈ గ్రామంలో మహిళలకు 30 రోజుల ప్రత్యేక టైలరింగ్ శిక్షణ ప్రారంభం కానుంది

**కావలసిన పత్రాలు జిరాక్స్**

ఆధార్ కార్డు, వైట్ రేషన్ కార్డు, చదువుకున్న సర్టిఫికెట్లు 4 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో ఆఫీసులో దరఖాస్తు చేసుకోవాలి.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ పరమేశ్వర్ మాట్లాడుతూమన జిల్లా కేంద్రంలో ఇలాంటి ఉచిత శిక్షణ సంస్థ ఉండటం మన అదృష్టమన్నారు. నిరుద్యోగ యువత, మహిళలు తమకు నచ్చిన కోర్సును ఎంచుకుని, స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. గ్రామంలోని అర్హులైన నిరుద్యోగులను గుర్తించి సంస్థలో చేర్పించడానికి తన వంతు బాధ్యత తీసుకుంటానని ఆయన తెలిపారు.ఈ అవగాహన సదస్సులో సంస్థ ప్రతినిధులు గేము నాయక్, మొహమ్మద్ నజీమ్, ఉప సర్పంచ్ బాబు,ఎన్ జి ఓ ప్రతినిధి కరుణాకర్, మహేశ్వరీ దాదాపు 40 మంది మహిళా సంఘాల సభ్యులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్ట్ పత్రాల పంపిణి



**అగ్నిధార న్యూస్ కమన్పూర్**

గురువారం పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలం జూరపల్లి గ్రామంలో జూలపల్లి సర్పంచ్ పోల్దాసరి వనిత సాయి కుమార్ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ ఓటర్ లిస్ట్ పత్రాల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం రాజ మహేందర్ వార్డు సభ్యులు వేముల సత్యనారాయణ బొల్లంపల్లి సంతోష్ కుమార్ సోప్పరిసంతోష్ కుమార్ ఇరుగురాల రాజు బిఎల్ఓలు స్వప్న లావణ్య రాజేశ్వరి వివోఏ ప్రేమలత స్వప్న టీచర్లు గ్రామ ప్రజలు పార్టీ బి ఎల్ ఏ లు గ్రామ ప్రజలు అన్ని పార్టీల బిఎల్ఏలు పాల్గొనడం జరిగింది

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తలకొండపల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుశీకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండ పల్లి మండల కేంద్రంలో ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో తలకొండపల్లి పట్టణ కేంద్రంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం తలకొండపల్లి మండల కేంద్రంలో నీ దేవకి పశీక్షన్ హాల్ లో ఈనెల జూలై 04 శనివారం నుండి జూలై 12 ఆదివారం వరకు నిర్వహించడం జరుగుతుంది అని ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుశీకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు ఈ సందర్బంగా శిబిరంలో అందించే సేవలు ఉచిత కంటి పరీక్షలు కంటి శుక్లాలు ఉన్న వారికి వెంటనే పూర్తిగా ఉచిత ఆపరేషన్,ప్రముఖ శంకర నేత్రాలయ చెన్నై కి చెందిన నిపుణులైన నేత్ర వైద్యులచే పరీక్షలు మరియు చికిత్స,అవసరమైన వైద్య సూచనలు చేయడం జరుగుతుంది కావున తలకొండపల్లి మండలం మరియు పరిసర గ్రామాల ప్రజలందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకీ రెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

## షిప్ ఛైర్మన్ సరిత తిరుపతయ్య నీ సన్మానించిన తలకొండపల్లి కాంగ్రెస్ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి నియోజకవర్గం కేంద్రంలో ప్రజాపాలన – ప్రగతి నివేదిక – మహనీయుల జ్ఞాన యాత్ర ముగింపు సమావేశంలో కల్వకుర్తి లో నిర్వహించిన సమావేశానికి పాల్గొనడానికి విచ్చేసిన ఛైర్మన్ తెలంగాణ స్టేట్ షిప్ ఉ గోట్ డెవలప్మెంట్ కో – ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ సరిత తిరుపతయ్య యాదవ్ నీ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన వెంకటపూర్ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, అమన్ గల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యట గీత నరసింహ, నాగర్ కర్నూల్ డిసిసి ఉప అధ్యక్షులు నాకినమోని వెంకటయ్య యాదవ్, వెల్జాల్ మాజీ ఉపసర్పంచ్ అజీజ్ , అవాంఛ నరసింహారెడ్డి రాజేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సభకు బయలుదేరిన కాంగ్రెస్ నేతలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

మహనీయుల జ్ఞాన చైతన్య యాత్ర ముగింపు కల్వకుర్తి బహిరంగ సభకు స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బయలుదేరారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పథం దిశగా సాగుతోందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు యెన్నం భూపతి రెడ్డి, గుండాల సర్పంచ్ శిరీష వెంకట్ యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ బాదేపల్లి మల్లయ్య, ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఎండి రషీద్, మదన్ గౌడ్, రంగనాథం, కొండయ్య, పురుషోత్తమాచారి, పుల్లయ్య, కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ మట్ట భరత్ గౌడ్, అన్నెపు ప్రశాంత్, ఈదులపల్లి శ్రీనివాస్, గోరటి భరత్, సికిందర్, కొమరయ్య, వలి, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయనిధి

**మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాశ్ రావు**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

జగదేవపూర్ సీఎం సహాయనిధి పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తీగుల్ మాజీ సర్పంచ్ యువజన కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కప్పర భాను ప్రకాశ్ రావు అన్నారు. జగదేవపూర్ మండలం కు చెందిన పలువురు అనారోగ్యం కారణంగా హాస్పిటల్ లో చేరారు. హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం అధికంగా డబ్బులు ఖర్చు కాగా తీగుల్ మాజీ సర్పంచ్ యువజన కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కప్పర భాను ప్రకాశ్ రావు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి సీఎం సహాయనిధి దరఖాస్తు చేయగా వారికి టి పి సి సి రాష్ట్ర అధికార ప్రతినిధి భండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో ఐదు మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 1,50,000 వేల రూపాయల చెక్కులను కప్పర భాను ప్రకాశ్ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బునారి రాజు వార్డు గోవిందు మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య పై నబీన్ మాట్లాడరేం పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్

**హైదరాబాద్** : అయోధ్య రామ మందిరంలో హుండీ కానుకల దోపిడీ గురించి ఆయన ఎందుకు మాట్లాడలేదుబీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ రాష్ట్ర పర్యటన అట్టర్ ఫ్లాప్ అయిందని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఎద్దేవా చేశారు. అయోధ్య రామ మందిరంలో హుండీ కానుకల దోపిడీ గురించి ఆయన ఎందుకు మాట్లాడలేదు, కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలంటూ తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసినా ఎందుకు

# కల్వకుర్తి మండల ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి మెరిట్ విద్యార్థులకు సన్మానం

**నగదు బహుమతుల ప్రదానం చేసినగొడుగు పరమేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్ల పరిషత్ ఉన్నత పాఠశాల కల్వకుర్తి మండలంలోని 11 ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ ఆధారంగా సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎంపికైన మండల టాపర్ కల్వకుర్తి జిల్ల పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల పాఠశాల కి చెందిని కె శివాని కి 10000 రూపాయల నగదు బహుమతి మరియు ప్రశంసాపత్రం మరియు జ్ఞాపిక అందజేసి అభినందించారు. అలాగే మండల్ 2 టాపర్ జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ కల్వకుర్తి విద్యార్థిని బి సాయి చందన కి 5000 నగదు బహుమతి మరియి ప్రశంసా పత్రం మరియు జ్ఞాపికతో సత్కరించడం జరిగింది అలాగే మండలం లోని వివిధ ప్రభుత్వ పాఠశాల మెరిటీ విద్యార్థులకు 2000 నగదు బహుమతి తో పాటు జ్ఞాపిక మరియు ప్రశంస పత్రం తో సత్కరించడం జరిగింది విదార్థుల తల్లిదండ్రుల తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుల కు జ్ఞాపిక తో సత్కరించడం జరిగింది ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముఖ్య అతిథులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు గొడుగు పరమేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, అలాంటి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి మరింత మంది విద్యార్థులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని చెప్పారు. విద్యార్థుల విజయాల్లో ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల త్యాగం ఎంతో కీలకమని, సమాజంలోని ప్రతి ఒక్కరూ విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయుల, చిరంజీవి వెంకటరమణ ఉపాధ్యాయులు శ్రీనివాస్, నరసింహ, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధుల, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని విజేతలను అభినందించారు.

## గురుకుల టెండర్లు కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య సవాళ్ల పర్వం

# నేతల అరెస్ట్.. టెన్షన్...





**హైదరాబాద్ :** తెలంగాణలో గురుకులాల టెండర్ల విషయంలో రాజకీయ రగడ రాజుకుంది. ఇందులో భారీ అక్రమాలు జరిగాయని చాలా రోజుల నుంచి బీఆర్ఎస్ ఆరోపిస్తూ వస్తోంది వాటితో ఇతర కుంభకోణాలపై కూడా చర్చిద్దామని కాంగ్రెస్ నేతలు సవాల్ చేశారు. దీనికి ప్రెస్‌క్లబ్‌ను వేదికగా చేసుకున్నారు. అయితే ఈ ఉదయం గన్ పార్క్ వద్దకు చేరుకున్న మంత్రులు చర్చకు తాము సిద్ధమని అయికే కేసీర్, హరీష్, కేటీఆర్ రావాలని సూచించారు. దీనికి స్పందించిన బీఆర్ఎస్ నేతలు గన్ పార్క్ వద్దే చర్చిద్దామని ప్రతిసవాల్ చేశారు. అక్కడకు బయల్దేరిన హరీష్ సహా కీలక నేతలను పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణలో అప్పులు, అభివృద్ధి, కుంభకోణాల చుట్టే రాజకీయం తీరుగుతోంది. ప్రభుత్వం చేస్తున్న ప్రతి పనిలో అవినీతి రాజ్యమేలుతోందని బీఆర్ఎస్ ఆరోపిస్తూ వస్తోంది. దీనికి కాంగ్రెస్ కౌంటర్ ఇస్తూ వచ్చింది. బ్రోకర్లకు, డ్రగ్స్ సప్లయర్స్‌కు టెండర్లు కట్టబెట్టారని, తమ వద్ద సాక్ష్యాలు ఉన్నాయని ఎక్కడైనా చర్చకు సిద్ధమని, ముఖ్యమంత్రి వస్తారా అని సవాల్ చేశారు బీఆర్ఎస్ నేత ప్రవీణ్‌కుమార్. దీనికి కాంగ్రెస్ నుంచి కూడా అదే స్థాయిలో కౌంటర్ వచ్చింది. కాంగ్రెస్ లీడర్ బల్మూరి వెంకట్ సవాల్ స్వీకరించారు. ప్రెస్‌క్లబ్‌లో చర్చకు రావాలని అన్నారు. అందుకు ప్రవీణ్ కుమార్ సిద్ధమయ్యారు. అయితే ఈ చర్చకు ప్రవీణ్ వస్తే కుదరని, కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులో ఒకరు రావాలని కాంగ్రెస్ నుంచి డిమాండ్ వచ్చింది. వారు ఎక్కడైనా ప్లేస్ చెబితే తాము చర్చించేందుకు సిద్ధమని కాంగ్రెస్ మంత్రులు రెడీ అయ్యారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్ గన్‌పార్క్ వద్దకు వెళ్లి నివాళి అర్పించి బైఠాయించారు. బీఆర్ఎస్ నేతలు ఎప్పుడు ఎక్కడకు పిలిస్తే తాము అక్కడకు వస్తామని అన్నారు. అప్పటికే తెలంగాణ భవన్‌లో రెడీగా ఉన్న కేటీఆర్, హరీష్, ప్రవీణ్‌కుమార్ గన్ పార్క్ వద్దే చర్చిద్దామని అన్నారు. మంత్రుల యాక్షన్‌కు రియాక్షన్‌గా వెంటనే హరీష్, ప్రవీణ్ కుమార్ తమ కారులో గన్‌పార్క్ వద్దకు బయల్దేరారు. గురుకులాల టెండర్ల ప్రక్రియలో అక్రమాలు జరిగినట్టు ఆధారాలు ఉన్నాయని వాటిని మంత్రుల ముందు పెట్టి నిజానిజాలు నిగ్గు తేలుస్తామని పేర్కొన్నారు. అయితే హరీష్, ప్రవీణ్ కుమార్‌ను పోలీసులు తెలంగాణ భవన్ గేటు దాటక ముందే అడ్డుకున్నారు. బీఆర్ఎస్ నేతలు మంత్రులు ఉండే ప్రాంతానికి వెళ్తే శాంతి భద్రతల ఇష్యూ వస్తుందని అందుకే వెళ్లనివ్వబోమని స్పష్టం చేశారు. అయితే తమను మంత్రులే ఆహ్వానించారని, పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచిది కాదని మండిపడ్డారు. అయినా పోలీసులు వారి కాన్వాయ్‌ను ముందుకు కదిలేందుకు అనుమతి ఇవ్వలేదు. కారులో ఉంటూనే గన్‌పార్క్ వద్ద ఉన్న మంత్రులు అజారుద్దీ, పొన్నం ప్రభాకర్, లక్ష్మణ్‌కు హరీష్‌రావు ఫోన్ చేశారు. వాళ్లెవరూ ఫోన్ లిఫ్ట్ చేయలేదు. ఆ విషయాన్ని మీడియాకు వివరించారు. మంత్రులు సవాల్ చేసి వెనుక నుంచి పోలీసులను అడ్డం పెట్టుకొని తప్పించుకొని పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. వారికి నిజంగానే తప్పు చేయలేదని కాన్ఫిడెన్స్ ఉంటే తమకు అనుమతి ఇవ్వాలని సవాల్ చేశారు. వాహనాలను వదలకపోవడంతో హరీష్ రావు కారు దిగి కాలినడకన వెళ్లేందుకు యత్నించారు. ఆయన్ని మిగతా నేతలు అనుసరించే ప్రయత్నం చేశారు. అయితే వెంటనే పోలీసులు అలర్ట్ అయ్యారు. హరీష్‌రావుతోపాటు మిగతా నేతలను అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి తరలించేశారు. ఈ క్రమంలో వారిని తరలించే వాహనాలను బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకోవడంకో కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. అదుపులోకి తీసుకున్న తర్వాత హరీష్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. మంత్రుల వద్ద విషయం లేదని అందుకే పోలీసులను అడ్డం పెట్టుకొని పారిపోయాదని మండిపడ్డారు. టెండర్ల ప్రక్రియలో అవినీతి జరిగిందని ఒప్పుకున్నారని, అయినా సరే దీన్ని ఇక్కడితే వదిలే ప్రసక్తే లేదని అన్నారు. అసెంబ్లీలోనే ప్రభుత్వాన్ని ఎండగడతామని అన్నారు. వారి అవినీతి ప్రజల ముందు ఉంచుతామని అన్నారు.

### పారిపోయారన్న కేటీఆర్

తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. గురుకుల టెండర్లలో అవకతవకలు, రాష్ట్ర అప్పుల అంశంపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య చోటుచేసుకున్న సవాళ్లు, ప్రతిసవాళ్లు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. బహిరంగ చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ విసిరిన సవాల్‌ను స్వీకరించి గన్ పార్క్ వైపు బయలుదేరిన బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకోవడంతో హైడ్రామా నెలకొంది. ఈ పరిణామాలపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య జరుగుతున్న వ్యవహారం 'బిగ్ బాస్' షోను తలపిస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. పైకి పోరాటంలా కనిపిస్తున్నా, లోపల ఆ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. ఈ రెండు పార్టీల అవినీతి, రాష్ట్ర అప్పులు, పాలనా వైఫల్యాలపై బహిరంగ చర్చ ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుకు సూచించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో తెలంగాణకు కేంద్రం అందిస్తున్న సహకారాన్ని కూడా ప్రజలకు వివరిద్దామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు 'డబుల్ ఎలిమినేషన్' తప్పదని, రాష్ట్రంలో 'డబుల్ ఇంజిన్' సర్కార్ రావడం ఖాయమని బండి సంజయ్ జోస్యం చెప్పారుతెలంగాణ అప్పులు, అవినీతి అధికార ప్రతిపక్షాల మధ్య సాగుతున్న సవాళ్ల రాజకీయం ఇంకా సద్దుమణగలేదు. చాలా సార్లు ఇలాంటి సవాళ్లు చేసి తప్పించుకొని పారిపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. సవాళ్లు చేసి పోరిపోయిన ప్రభుత్వం దీన్నిపై అసెంబ్లీలోనైనా చర్చించాలని డిమాండ్ చేశారు. అక్కడైతే స్పీకర్ వాళ్లకు రక్షణగా ఉంటారని అన్నారు. తమకు ఎలాంటి అడ్డంకులు లేకుండా గంట మైకు ఇచ్చి వారు ఎన్ని గంటలైనా మాట్లాడుకోవచ్చని అన్నారు. సవాల్ చేసింది వారేనని, పారిపోయంది కూడా వారేనని అన్నారు. తెలంగాణను అప్పుల్లో ముంచి ప్రభుత్వాన్ని అప్పగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. దీనిపై ఎక్కడైనా చర్చకు కేసీఆర్ వస్తే సిద్ధమని సవాల్ చేశారు. దీనిపై రియాక్ట్ అయిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాము కూడా సిద్ధమని ప్రకటించారు. టైం, ప్లేస్ చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో తాము చేసినవి, రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసినవి చర్చిద్దామని అన్నారు. అయితే దీనికి స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, కేటీఆర్‌తో చర్చించేందుకు తాను సిద్ధమని వెల్లడించారు. ఎక్కడో ఎందుకు తెలంగాణ భవన్‌కే వస్తానని కూడా ప్రకటించారు. గురువారం ఉదయం 11 గంటలకు చర్చిద్దామని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్‌ను సీరియస్‌గా తీసుకున్న బీఆర్ఎస్ తెలంగాణ భవన్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఉదయమే కేటీఆర్, హరీష్‌రావు లెక్కలతో తెలంగాణ భవన్‌కు వచ్చారు. ఇంతలో గన్‌పార్క్ వద్దకు చర్చకు రమ్మని మంత్రులు పిలవడంతో హరీష్‌రావు అక్కడకు వెళ్లారు. కానీ కేటీఆర్ మాత్రం జూపల్లి కోసం ఎదురు చూశారు. పన్నెండున్నర దాటిన జూపల్లి రాకపోవడంతో మాజీ మంత్రి కేటీఆర్ మీడయా ముందుకు వచ్చారు. మంత్రి కోసం ప్రత్యేకంగా కుర్చీ వేసి శాలువా కూడా రెడీ చేశామని, యినా ఆయన రాలేదని ఎద్దేవా చేశారు. అప్పులు అభివృద్ధిపై చర్చిద్దామని సవాల్ చేసి వస్తానని చెప్పిన మంత్రి పారిపోయారని అన్నారు. ఈ ప్రభుత్వంలో మంత్రులకు, ముఖ్యమంత్రికి ఇదొక అలవాటుగా మారిందన్నారు. రేవంత్ రెడ్డి చేసిన సవాల్‌కు తాము స్పందిస్తే మధ్యలో మంత్రి జూపల్లి జోక్యం చేసుకున్నారని, సరే ఆయనైనా వస్తారని అనుకుంటే తోకముడిచారని కేటీఆర్ మండిపడ్డారు. తనకు తానుగానే తెలంగాణ భవన్‌కు వస్తానని చెప్పారని, ఇప్పుడు గన్ పార్క్ అంటూ మాట మార్చారని చెప్పారు. అక్కడకు వెళ్తే చార్మినార్ అంటారని ఎద్దేవా చేశారు. ఎక్కడికైనా తాము బయల్దేరితే తెలంగాణ భవన్ దాటక ముందే అరెస్టు చేస్తున్నారని అన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని డ్రామా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు జూపల్లికి తన శాఖలో ఏ జరుగుతుందో తెలియదని, ముఖ్యమంత్రి, ఆయన మధ్య జరిగిన పంచాయితీకి ఒక అధికారి ఉద్యోగం వదిలి వెళ్లిపోయారని ఆరోపించారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు చర్చకు వస్తానని చెప్పి పారిపోయారని అన్నారు. అసమర్థుడి జీవన యాత్రలా సీఎం రేవంత్ పాలన ఉందని కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లో లక్ష ఇళ్ల నిర్మించామని, దాని కంటే ఒక్క ఇంటినైనా నిర్మిస్తే దేనికైనా సిద్ధమని ప్రకటించారు.

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



**దుర్గం నగేష్ హౌస్ అరెస్ట్**

**'ఛలో ఉప్పల్ భగాయత్'కు వెళ్లకుండా పోలీసుల నిర్బంధం**

**ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని మండిపాటు**

**250 గజాల స్థలాలు, పెన్షన్ల సాధన వరకు పోరాటం కొనసాగుతుందన్న నగేష్**

**అగ్నిధార న్యూస్, (రామగుండం):**

తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలాలు, గౌరవ పెన్షన్ల సాధన లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్‌లో నిర్వహించ తలపెట్టిన మహా ధర్నా నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ కార్యక్రమానికి హాజరుకావడానికి సిద్ధమైన ప్రముఖ సామాజిక నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు, సమత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ దుర్గం నగేష్‌ను పోలీసులు గురువారం తెల్లవారుజామున ఆయన నివాసంలో గృహ నిర్బంధం చేశారు. ధర్నాకు వెళ్లకుండా ఇంటి పరిసరాల్లో పోలీసు బలగాలను మోహరించి, బయటకు వెళ్లకుండా అడ్డుకున్నట్లు సమాచారం. ఈ పరిణామంపై డాక్టర్ దుర్గం నగేష్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామ్య హక్కులను హరించే చర్యగా అభివర్ణించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన డాక్టర్ దుర్గం నగేష్, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించే నిరసన కార్యక్రమాలను పోలీసు యంత్రాంగం ద్వారా అణచివేయడం సమంజసం కాదన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు చేపట్టే ఉద్యమాలను నిర్బంధాలతో ఆపే ప్రయత్నాలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఉద్యమకారుల త్యాగాలు, ఆకాంక్షల ఫలితంగా ఏర్పడిందని గుర్తు చేసిన ఆయన, అదే ఉద్యమకారులు నేడు తమ హక్కుల కోసం పోరాడే పరిస్థితుల్లో గృహ నిర్బంధాలకు గురికావడం బాధాకరమని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కార్యకర్తలకు 250 గజాల ఇళ్ల స్థలాలు, గౌరవ పెన్షన్లు కల్పించాలనే డిమాండ్‌తో పలు సంస్థలు గత కొంతకాలంగా ఉద్యమాలు నిర్వహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉప్పల్ భగాయత్‌లో నిర్వహించ తలపెట్టిన మహా ధర్నాకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులు, సామాజిక సంఘాల ప్రతినిధులు హాజరుకావాలని నిర్ణయించారు. ఈ భూపోరాటం కల్వకుంట్ల కవిత నాయకత్వంలో కొనసాగుతోందని పేర్కొన్న డాక్టర్ దుర్గం నగేష్, నిర్బంధాలు, అరెస్టులతో ఉద్యమ స్ఫూర్తిని అణచివేయలేరని స్పష్టం చేశారు. ఎన్ని అవరోధాలు ఎదురైనా, ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి 250 గజాల స్థలం, గౌరవ పెన్షన్ అందే వరకు పోరాటం కొనసాగుతుందని డాక్టర్ దుర్గం నగేష్ తెలిపారు. ఉద్యమాల ద్వారా సాధించుకున్న రాష్ట్రంలో ప్రజల సమస్యలను వినిపించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉండాలని, ప్రభుత్వం ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడాలని ఆయన కోరారు.

ఉద్యమాల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిపై ప్రజాస్వామ్య వర్గాల్లో చర్చ జరుగుతుండగా, భవిష్యత్‌లో ఈ డిమాండ్లపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

## ప్రభుత్వ పాఠశాలలో తన కొడుకుని చేర్పించిన సర్పంచ్ లింగ రవి

**ఒక ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న తన కుమారుడిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌదర్పల్లి లో చేర్పించిన చౌదర్పల్లి గ్రామ సర్పంచ్ లింగ రవి**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలం గ్రామం చౌదర్పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారావు చేతులమీదుగా తన కుమారుడు ప్రదీప్ 9వ తరగతిలో అడ్మిషన్ తీసుకుని పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ లింగ రవి మాట్లాడుతూ తన ముగ్గురు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తున్నానని ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని , చక్కని గాలి వ్యక్తులు కలిగిన తరగతి గదులు మధ్యాహ్న భోజనం ఉచిత పుస్తకాలు దుస్తులు మొదలగు అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని చౌదర్పల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నరసింహారావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం చక్కని బోధన అందిస్తుందని ప్రైవేటు పాఠశాలలతో పోల్చుకుంటే అన్ని రకాలుగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడమే మేలని సర్పంచ్ లింగ రవి అన్నారు. గ్రామస్తులందరికీ ఆదర్శంగా ఉండాలని ప్రభుత్వ పాఠశాలలో తన పిల్లలను చేర్పించానని రవి అన్నారు. చౌదర్పల్లి పాఠశాలలో గత సంవత్సరం ట్రిబుల్ ఐటీ సీటు సాధించారని ప్రస్తుతం 100 శాతం ఫలితాలతో పాఠశాల ప్రగతి పథంలో నడుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహారావు తో పాటు ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి ఆదరాసు పల్లి శశిధర్ శ్రీపాల్ రెడ్డి శైలజ వెంకటమ్మ కనకయ్య మమత తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా చిలుకూరి మహేందర్ రెడ్డి

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా..**

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా చిలుకూరి మహేందర్ రెడ్డి నియమితులయ్యారు. టిపిసిసి మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షులు తూశీకుంట ఆంక్ష రెడ్డి సహకారంతో మొత్తం 26 ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలను నియమించారు. వారిలో రెండవ స్థానంలో జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన చిలుకూరి మహేందర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తూముకుంట నర్సారెడ్డి తనను గుర్తించి ఈ పదవి వచ్చేలా సహకరించినందుకు ధన్యవాదములు తెలిపారు. రాబోయే కాలంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని మహేందర్ రెడ్డి అన్నారు. అదేవిధంగా తనను గుర్తించి, ఆదరించిన ప్రతి ఒక్క నాయకునికి కార్యకర్తకు రుణపడి ఉంటానని అన్నారు.

## అధివరహ స్వామినీ దర్శించుకున్న బీజేపీ నాయకులు....

**అగ్నిధార న్యూస్ కమన్పూర్**



కమాన్ పూర్ మండల కేంద్రంలోనీ ఆధివరహ స్వామిని గురువారం మంథని బీజేపీ నియోజకవర్గ నాయకుడు మాజీ జడ్పీటీసీ చల్లా నారాయణ రెడ్డి దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు మచ్చ గిరి రాము, బర్ల సదయ్య అజయ్, దండే రమేష్, నర్సయ్య, పాల్గొనారు....

## బిజినెస్

### బ్యాంక్ అకౌంట్లో అంతకంటే ఎక్కువ విత్ డ్రా చేస్తే ట్రబుల్స్ తప్పవ్.. ఐటీ శాఖ నోటీసులు వచ్చే ఛాన్స్..!




ప్రభుత్వ పథకాలు పొందేందుకు, ఆర్థిక కార్యకలాపాలు సజావుగా నిర్వహించుకునేందుకు బ్యాంక్ అకౌంట్ అనేది ప్రతీఒక్కరికీ తప్పనిసరిగా మారిపోయింది. బ్యాంక్ అకౌంట్ లేనివారంటూ ఎవరూ ఉండదు. ప్రతీఒక్కరికీ ఒక్క బ్యాంక్ ఖాతా అయినా ఉంటుంది. కొంతమంది ఒకటి కంటే ఎక్కువ బ్యాంక్ అకౌంట్లను కూడా వాడుతున్నారు. అయితే బ్యాంక్ అకౌంట్లలో ఎంతైనా నగదు డిపాజిట్ చేయడం లేదా విత్ డ్రా చేయడం లాంటివి చేసుకోవచ్చు. దీని వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదు. కానీ ఒకేసారి భారీ మొత్తంలో జమ అయినా లేదా విత్ డ్రా చేసినా బ్యాంకులు మీ సమాచారాన్ని ఆదాయపు పన్ను శాఖకు పంపుతాయి. ఎంత పరిమితి దాటితే ఐటీ శాఖకు పంపుతాయనే విషయం ఒకసారి చూద్దాం. ఒక ఆర్థిక సంవత్సరంలో సేవింగ్స్ అకౌంట్ నుంచి రూ.10 లక్షల కంటే ఎక్కువ విత్ డ్రా చేసినా లేదా జమ చేసినా ఐటీ శాఖ దృష్టికి వెళుతుంది. ఆర్థిక సంవత్సరం మొత్తం ఎంత విత్ డ్రా చేశారు.. ఎంత డిపాజిట్ చేశారు అనే వివరాలను లెక్కిస్తారు. రూ.10 లక్షలు దాటితే బ్యాంకులు ఐటీ శాఖకు పంపుతాయి. డిపాజిట్లకు కూడా ఇదే నియమం వర్తిస్తుంది. ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టం ప్రకారం అధిక విలువ గల లావాదేవీలు ఆర్థిక లావాదేవీల నివేదిక, ాఖీ కింద రిపోర్ట్ చేస్తాయి బ్యాంకులు, పోస్టాఫీసులు. బ్యాంకులు మీ ట్రాన్సాక్షన్లను పాన్ కార్డుతో అనుసంధానించి ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కి పంపుతాయి. ఆదాయపు పన్ను శాఖ ఈ సమాచారాన్ని ఇతర ఆర్థిక పత్రాలతో పోలుస్తుంది. ఆదాయపు పన్ను రిటర్న్ వార్షిక సమాచార నివేదిక రికార్డులు, ఇతర ఆర్థిక వివరాలతో పోల్చుతుంది.

**ఆధారాలు ముఖ్యం**

ఒక వ్యక్తి తాను ప్రకటించిన ఆదాయంతో పోలిస్తే.. బ్యాంక్ ఖాతా నుంచి చేసిన విత్‌డ్రాలు,డిపాజిట్లు వారి ఆదాయానికి అనుగుణంగా లేకపోయతే ఆదాయపు పన్ను శాఖ విచారణ జరపవచ్చు. అందుకే మీరు పెద్ద మొత్తంలో నగదు లావాదేవీలు జరుపుతుంటే సరైన డాక్యుమెంట్స్, ఆదాయ వనరుల సమాచారాన్ని భద్రపర్చుకోవాలి. భవిష్యత్తులో ఐటీ శాఖ నుండి ఏదైనా నోటీసు వచ్చినా మీకు ఇబ్బంది ఉండదు. ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం పంపిన నోటీసుకు మీరు ఆధారాలతో సహా సమాధానమిస్తే ఎలాంటి ప్రాబ్లం ఉండదు. అందుకే ఒకేసారి బ్యాంక్ అకౌంట్లో మీ ఆదాయానికి మంచి నగదు డిపాజిట్, విత్ డ్రా చేస్తుంటే ప్రూఫ్స్ మీ దగ్గర ఉంచుకోండి.

# ఐటీ కంపెనీల ఆదాయాలకు ఎఫెక్ట్


ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) సేవల సంస్థల ఆదాయాలు ఒక మోస్తరు స్థాయికి పరిమితం కావచ్చని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (ఎంవోఎస్ఎల్) ఒక నివేదికలో పేర్కొంది. స్థూల పరిస్థితులు, కృత్రిమ మేథ (ఏఐ), భౌగోళిక రాజకీయాంశాలు క్లయింట్ల డిస్క్రెషనరీ వ్యయాలపైనా, అవి తీసుకునే నిర్ణయాలపైనా ప్రభావం చూపుతుండటం ఇందుకు కారణాలు కాగలవని వివరించింది. క్లయింట్లు నెమ్మదిగా నిర్ణయాలు తీసుకుంటూ ఉండటం, ఆచితూచి ఖర్చు చేస్తుండటంలాంటి పరిణామాలు ఎదురవుతున్నాయంటూ యాక్సెంచర్ ఇటీవల పేర్కొనడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తుందని ఎంవోఎస్ఎల్ వివరించింది. క్యూ1 పనితీరు ముందుగా అంచనా వేసిన దానికన్నా తక్కువగా ఉండొచ్చని భావిస్తున్నట్లు కేపీఐటీ టెక్నాలజీస్ సైతం వెల్లడించిన నేపథ్యంలో ఎంవోఎస్ఎల్ నివేదిక ప్రాధాన్యం సంతరించుకుంది. వివిధ కారణాలరీత్యా క్యూ1లో డిమాండ్ నెమ్మదించి ఉంటుందని అంచనా వేస్తున్నట్లు రిపోర్టు పేర్కొంది. రెండో త్రైమాసికం కూడా అదే విధంగా ప్రారంభం కావొచ్చని వివరించింది. క్యూ1లో ఐటీ కంపెనీలు తామిచ్చిన గైడెన్స్ గరిష్ట స్థాయిని కుదించవచ్చని నివేదిక వివరించింది. హెచ్‌సీఎల్‌టీ వృద్ధి గైడెన్స్‌ని 100 బేసిస్ పాయింట్ల మేర కుదించవచ్చు. ఇన్ఫోసిస్ 50 బేసిస్ పాయింట్లు తగ్గించి 1.5––3 శాతానికి పరిమితం చేయొచ్చు.



త్రైమాసికాలవారీగా స్థిర కరెన్సీ ప్రాతిపదికన లార్జ్ క్యాప్ సంస్థల వృద్ధి 2 శాతం వరకు ఉండొచ్చు, మిడ్––క్యాప్స్ మళ్లీ రాణించి, 4.8 శాతం వరకు వృద్ధి నమోదు చేయొచ్చు. వివిధ విభాగాలవారీగా చూస్తే మెరుగైన డీల్స్ దన్నుతో బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా (బీఎఫ్ఎస్ఐ) పటిష్టంగా ఉంటోంది. హై––టెక్ విభాగం మిశ్రమంగా కనిపిస్తోంది.

# పీఎఫ్ విత్‌డ్రా నిబంధనల్లో కీలక మార్పులు

ఉద్యోగుల భవిష్య నిధి పథకంలో కేంద్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. నగదు ఉపసంహరణ నిబంధనలను సవరిస్తూ 'ఉద్యోగుల భవిష్య నిధి పథకం 2026'ను నోటిఫై చేసింది. జూన్ 29 నుంచి అమల్లోకి వచ్చిన ఈ కొత్త నిబంధనల ప్రకారం.. పీఎఫ్ ఖాతా నుంచి పాక్షికంగా డబ్బులు విత్‌డ్రా చేయాలంటే ఖాతాలో కనీసం 25 శాతం బ్యాలెన్స్ ఉంచడం తప్పనిసరి. ఉద్యోగి, యాజమాన్యం వాటాలు రెండింటికీ ఈ నిబంధన వర్తిస్తుంది. ఈ కొత్త నియమం ప్రకారం విత్‌డ్రాకు అందుబాటులో ఉండే మొత్తాన్ని లెక్కించే ముందు ఈ కనీస బ్యాలెన్స్‌ను పక్కన పెట్టాల్సి ఉంటుంది. ఉదాహరణకు.. ఒకరి ఖాతాలో రూ.1 లక్ష అర్హత మొత్తం ఉంటే.. అందులో రూ.25,000 కనీస బ్యాలెన్స్‌గా ఉంచి, మిగిలిన రూ.75,000 నుంచే పథకం నిబంధనలకు లోబడి విత్‌డ్రా చేసుకోవాల్సి ఉంటుంది. ఈ 25 శాతం తప్పనిసరి బ్యాలెన్స్‌ను తీసివేయగా మిగిలిన మొత్తాన్నే 'అర్హత ఉన్న సభ్యుని బ్యాలెన్స్ గా ఈపీఎఫ్ఓ నిర్వచించింది. కొత్త పథకం కింద పాక్షిక విత్‌డ్రాలకు అనుమతించే కారణాల జాబితాను కూడా విస్తరించారు. గృహ సంబంధిత అవసరాలైన ఇల్లు లేదా ఫ్లాట్ కొనుగోలు, ఇంటి నిర్మాణానికి స్థలం కొనుగోలు, గృహ నిర్మాణం, గృహ రుణం తిరిగి చెల్లించడం, ఇంటి మరమ్మతులు లేదా ఆధునీకరణ వంటి వాటికి నిధులు డ్రా చేసుకోవచ్చు. వీటితో పాటు అనారోగ్యం, పిల్లల ఉన్నత విద్య, వివాహం వంటి ఖర్చుల కోసం 'అర్హత



ఉన్న బ్యాలెన్స్' లో 100 శాతం వరకు విత్‌డ్రా చేసుకునేందుకు అనుమతి ఇచ్చారు. ఉద్యోగంలో చేరిన 12 నెలల తర్వాత పాక్షిక విత్‌డ్రాలకు అర్హత లభిస్తుంది. ప్రత్యేక పరిస్థితుల్లో విత్‌డ్రా చేసుకునేందుకు అదనపు వివరణలు ఇవ్వాల్సిన అవసరం లేదని కూడా స్పష్టంచేశారు. మరోవైపు ఈపీఎఫ్ఓ తన సేవలను మరింత సులభతరం చేసేందుకు సాంకేతికతను జోడిస్తోంది. త్వరలోనే చందాదారులు తమ పీఎఫ్ డబ్బులను నేరుగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ద్వారా తమ బ్యాంకు ఖాతాల్లోకి పొందే సదుపాయాన్ని అందుబాటులోకి తేనుంది. దీనికి సంబంధించిన టెస్టింగ్ ఇప్పటికే పూర్తయింది. ఈ విధానం ద్వారా 7 కోట్లకుపైగా సభ్యులకు సేవలు వేగంగా, సులభంగా అందనున్నాయి. మరో నెల రోజుల్లో వాట్సాప్ ద్వారా కూడా కీలక సేవలను ప్రారంభించాలని ఈపీఎఫ్ఓ యోచిస్తోంది. ఈపీఎఫ్ఓ వెరిఫైడ్ వాట్సాప్ నంబర్‌కు 'హలో' అని మెసేజ్ పంపడం ద్వారా చందాదారులు సేవలు పొందవచ్చు. పీఎఫ్ బ్యాలెన్స్ చెక్ చేసుకోవడం, చివరి ఐదు లావాదేవీల వివరాలు, క్లెయిమ్ స్టేటస్ ట్రాకింగ్ వంటివి వాట్సాప్‌లోనే తెలుసుకోవచ్చు. ఈ సేవలను ప్రాంతీయ భాషల్లోనూ అందుబాటులోకి తీసుకురానుండటం విశేషం. ఒకవైపు విత్‌డ్రా నిబంధనలను కఠినతరం చేస్తూనే మరోవైపు సాంకేతికత సాయంతో సేవలను సులభతరం చేయడం ద్వారా సభ్యులకు మెరుగైన అనుభవాన్ని అందించాలని ఈపీఎఫ్ఓ లక్ష్యంగా పెట్టుకుంది.

## సంజూ శాంసన్‌కు భారీ షాక్..!

# జట్టు నుంచి రిలీజ్?

కేరళ క్రికెట్ లీగ్ –2026 సీజన్ ముందు మొత్తం ఆరు ఫ్రాంచైజీలు తాము రిటైన్ చేసుకున్న ఆటగాళ్ల జాబితాను విడుదల చేశాయి. అయితే టీమిండియా స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్‌ను 'కొచ్చి బ్లూ టైగర్స్' ఫ్రాంచైజీ వేలంలోకి విడిచిపెట్టి అందరిని షాక్‌కు గురిచేసింది. గత సీజన్‌లో కొచ్చి తరపున 6 మ్యాచ్‌లు ఆడిన 186.80 స్ట్రైక్ రేటుతో 368 పరుగులు చేశాడు. అయినప్పటికి అతడిని రిటైన్ చేసుకోలేదు. అతడి అందుబాటుపై స్పష్టత లేకపోవడంతో కొచ్చి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కేసీఎల్ మూడో సీజన్ ఆగస్టు 20 నుండి సెప్టెంబర్ 5 వరకు జరగనుంది. ఈ సమయంలో భారత జట్టుకు ఎలాంటి టీ20 మ్యాచ్‌లు లేవు. సంజూ ప్రస్తుతం కేవలం టీ20 ఫార్మాట్ మాత్రమే ఆడుతున్నందున, అతడు కేసీఎల్ వేలంలో పాల్గొనే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అంతేకాకుండా గత సీజన్‌లో శాంసన్‌ను రూ. 26.80 లక్షలకు కొచ్చి కొనుగోలు చేసింది. కొచ్చి తమ వేలం బడ్జెట్ (రూ. 50 లక్షలు)లో సగానికిపైగా సంజూ కోసమే ఖర్చు చేసింది. దీంతో కొచ్చి జట్టు తమ బడ్జెట్‌లో 50 శాతానికి పైగా మొత్తాన్ని ఆదా చేసినట్లైంది. అతడిని రిలీజ్ చేయడానికి ఇదొక కారణం కూడా కావచ్చు. సంజూతో పాటు కేరళ మాజీ కెప్టెన్ సచిన్ బేబీని కూడా ఫ్రాంచైజీ విడుదల చేసింది. మరో టీమిండియా




వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఢిల్లీ ప్రీమియర్ లీగ్–2026 నుంచి తప్పుకొన్నాడు. శ్రీలంకతో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కారణంగా పంత్ ఈ నిర్ణయం తీసుకున్నాడు.

### రంగారెడ్డి రైజర్స్‌ను చిత్తు చేసిన కరీంనగర్

తెలంగాణ ప్రీమియర్ లీగ్–2026లో కరీంనగర్ హ్యాట్రిక్ విజయాలను నమోదు చేసింది. గురువారం ఉప్పల్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో రంగారెడ్డి రైజర్స్‌ను 58 పరుగుల తేడాతో కరీంనగర్ చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కరీంనగర్ నిర్ణీత నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 230 పరుగుల భారీ స్కోర్ సాధించింది. మరోసారి వికెట్ కీపర్ బ్యాటర్ రాహుల్ రాదేశ్(37 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సలతో 72) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అతడితో పాటు హెచ్‌కే సింహా(60), చందన్ సహానీ(7 బంతుల్లో 17) రాణించారు. రంగారెడ్డి బౌలర్లలో తన్మయ్ జడ్డా రెండు, త్యాగరాజన్, నితిన్ తలా వికెట్ సాధించారు. అనంతరం 231 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రంగారెడ్డి



నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులకే పరిమితమైంది. రైజర్స్ ఇన్నింగ్స్‌లో ఆధిత్య జవ్వాజీ(48), కరియప్ప(30) మినహా మిగితా బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. కరీంనగర్ స్పిన్నర్ నారాయణ తేజ మూడు వికెట్లు పడగొట్టగా.. శుభమ్ శర్మ, దినేష్ తలా రెండు వికెట్లు సాధించారు.

## స్పోర్ట్స్

### శ్రీలంకలో టీమిండియా పర్యటన.. ఆగస్టు 15 నుంచి టెస్టు సిరీస్




**కొలంబో:** టెస్టు సిరీస్ కోసం టీమిండియా జట్టు శ్రీలంక లో పర్యటించనున్నది. ఆగస్టు 15 నుంచి 27వ తేదీ మధ్య ఇరు జట్లు రెండు టెస్టుల్లో తలపనున్నాయి. వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌లో భాగంగా ఈ సిరీస్ నిర్వహిస్తున్నట్లు శ్రీలంక క్రికెట్ బోర్డు తెలిపింది. గాలేలో తొలి టెస్టు, కొలంబోలో రెండో టెస్టును వేదికగా ఫిక్స్ చేశారు. ఆగస్టు 15వ తేదీన గాలే ఇంటర్నేషనల్ స్టేడియంలో తొలి టెస్టు ప్రారంభంకానున్నది. ఆగస్టు 23వ తేదీ నుంచి కొలంబో స్టేడియంలో రెండో టెస్టు ఆడనున్నారు. గతంలో రెండు సార్లు వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో భారత్ ఓడిన విషయం తెలిసిందే. డబ్ల్యూటీసీ టైటిల్‌ను ఇండియా గెలవలేకపోయింది. ప్రస్తుతం డబ్ల్యూటీసీ రేసులో టీమిండియా జట్టు అయిదో స్థానంలో ఉన్నది. ఆ తర్వాత శ్రీలంక ఆరో స్థానంలో ఉంది. ఇక నవంబర్–డిసెంబర్ నెలల్లో న్యూజిలాండ్‌లోనూ ఇండియా పర్యటించనున్నది. శుభమన్ గిల్ నేతృత్వంలోని భారత టెస్టు జట్టు ఇంగ్లండ్‌తో సిరీస్‌ను 2–2 తేడాతో డ్రా చేసుకున్నది. వెస్టిండీస్‌తో జరిగిన హోం సిరీస్‌ను గెలుచుకున్న విషయం తెలిసిందే. అయితే గత ఏడాది స్వదేశీ గడ్డపై దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్‌లో భారత్ ఘోర పరాభవాన్ని చవిచూసింది. 2017లో చివరిసారి శ్రీలంకలో భారత్ పర్యటించింది. 9 ఏళ్ల గ్యాప్ తర్వాత లంకలో టీమిండియా టెస్టు సిరీస్ ఆడనున్నది. గత సిరీస్‌ను భారత్ 3–0 తేడాతో గెలుచుకున్నది.



## ‘జన నాయకుడు’ రిలీజ్‌కు లైన్ క్లియర్...

## విజయ్ చివరి సినిమా సెన్సార్ పూర్తి చేసుకుందా?

కోలీవుడ్ స్టార్ హీరో, ప్రస్తుతం తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జోసెఫ్ విజయ్ నటించిన చివరి చిత్రం ‘జన నాయగన్’ (తెలుగులో ‘జన నాయకుడు’) మరోసారి వార్తల్లో నిలిచింది. రాజకీయాల్లో పూర్తిస్థాయిలో అడుగుపెట్టే ముందు విజయ్ నటించిన ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే సెన్సార్‌కు సంబంధించిన సమస్యల కారణంగా సినిమా విడుదల ఆలస్యమవుతుండగా, ఇప్పుడు ఆ అడ్డంకులు తొలగిపోయాయని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.దర్శకుడు హెచ్. వినోద్ తెరకెక్కించిన ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో రూపొందించారు. తమిళంతో పాటు తెలుగు, హిందీ భాషల్లో పాన్-ఇండియా స్థాయిలో విడుదల చేయాలని నిర్మాతలు ముందుగానే ప్రకటించారు. గతంలో ఈ సినిమాను 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నట్లు ప్రకటించినప్పటికీ, సెన్సార్ ప్రక్రియలో ఎదురైన ఇబ్బందులతో ఆ ప్రణాళిక వాయిదా పడింది. సినీ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, గతేడాది డిసెంబర్‌లో చిత్రాన్ని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ పరిశీలనకు పంపారు. అయితే సినిమాలోని కొన్ని రాజకీయ అంశాలు, సంభాషణలపై సెన్సార్ సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ప్రచారం జరిగింది. అనంతరం కొన్ని న్యాయపరమైన అంశాలు కూడా తెరపైకి రావడంతో సినిమా విడుదలపై అనిశ్చితి నెలకొంది.దాదాపు ఏడు నెలల తర్వాత ఇప్పుడు సెన్సార్ సమస్యలు పరిష్కార దశకు చేరుకున్నాయని కోలీవుడ్‌లో జోరుగా చర్చ సాగుతోంది. ఇటీవల సోషల్ మీడియాలో ‘జన నాయగన్’ చిత్రానికి జదీఖీజ ‘యూ’ సర్టిఫికేట్ జారీ చేసిందని, త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నారని పోస్టులు వైరల్ అవుతున్నాయి. మరోవైపు, ఇంకా సెన్సార్ ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలో క్లియరెన్స్ వచ్చే అవకాశముందని మరికొందరు పేర్కొంటున్నారు. అయితే, ఈ వార్తలపై చిత్ర బృందం లేదా జదీఖీజ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అందువల్ల ‘యూ’ సర్టిఫికేట్ మంజూరైందనే విషయాన్ని అధికారికంగా ధృవీకరించలేం. రాజకీయాల్లోకి వెళ్లే ముందు విజయ్ నటించిన చివరి సినిమా కావడంతో ‘జన నాయగన్’పై అభిమానుల్లో ప్రత్యేకమైన ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఒకేసారి భారీ స్థాయిలో విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నారు.సినిమా విడుదలకు సంబంధించిన అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఒకసారి విడుదల తేదీ ప్రకటిస్తే, విజయ్ సినీ ప్రయాణానికి ముగింపు పలికే ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసేందుకు అభిమానులు సిద్ధమవుతున్నారు.




## ‘లెనిన్’ అంటే కమ్యూనిజం కాదు.. టైటిల్ వెనుక ఉన్న అసలు కథ వెల్లడించిన అఖిల్!

అక్కినేని అఖిల్ కథానాయకుడిగా నటిస్తున్న సరికొత్త రస్టిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘లెనిన్’ చిత్రం జూలై 10న అత్యంత భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అయితే ఈ సినిమా టైటిల్ అనౌన్స్ చేసినప్పటి నుంచి ప్రేక్షకుల్లో తీవ్ర ఆసక్తితో పాటు పలు రకాల అనుమానాలు వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. ‘లెనిన్’ అనే పేరు వినగానే ఇది రాజకీయ నేపథ్యమున్న సినిమానో లేదా కమ్యూనిజం సిద్ధాంతాల గురించిన కథో అయి ఉంటుందని సినీ వర్గాల్లో గట్టి ప్రచారం సాగింది. అయితే తాజాగా ఈ టైటిల్ వెనుక ఉన్న అసలు రహస్యాన్ని హీరో అఖిల్ స్వయంగా వెల్లడించి అందరి అనుమానాలకు పూర్తి క్లారిటీ ఇచ్చారు. ఈ సినిమా టైటిల్‌కు ఎలాంటి పొలిటికల్ కనెక్టివిటీ లేదని, ఇది పూర్తిగా ఒక కల్పిత కథ ఆధారంగా తెరకెక్కిన చిత్రమని అఖిల్ స్పష్టం చేశారు. దర్శకుడు నందు గారి స్వగ్రామమైన రాయలసీమ ప్రాంతానికి తాను వెళ్ళినప్పుడు అక్కడ ‘లెనిన్ బాబు’ అనే ఒక వ్యక్తిని కలిశానని, ఆ ప్రాంతంలో కమ్యూనిస్ట్ మూలాలు లేదా ఆ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులైన కుటుంబాలు తమ పిల్లలకు లెనిన్, స్టాలిన్ వంటి పేర్లు పెట్టుకోవడం చాలా సాధారణమని ఆయన వివరించారు. అలా రాయలసీమలో ఇది చాలా కామన్ పేరుగా మారిపోయిందని అఖిల్ పేర్కొన్నారు. దర్శకుడు నందుకు ఈ పేరు పట్ల ఉన్న ప్రత్యేక ఇష్టం, గౌరవంతోనే ఈ టైటిల్‌ను ఎంచుకున్నట్లు అఖిల్ తెలిపారు. కథ ప్రకారం సమాజంలో ఒక బలమైన శక్తిగా ఎదిగి, సహజ సిద్ధమైన నాయకత్వ లక్షణాలతో ప్రజలను నడిపించే ఒక పవర్‌ఫుల్ కుర్రాడి పాత్రకు ఈ పేరు సరిపోతుందని భావించి ‘లెనిన్’ అని ఫిక్స్ చేశారు. ఈ పేరు కేవలం కమ్యూనిజానికి మాత్రమే కాకుండా ఒక అద్భుతమైన లీడర్‌షిప్‌కు ప్రతీకగా నిలుస్తుందని చిత్ర బృందం నమ్ముతోంది. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం రాయలసీమ పల్లెటూరి నేపథ్యంలో సాగే ఇంటెన్స్ యాక్షన్ లవ్ డ్రామాగా రూపొందింది. అఖిల్ తన కెరీర్‌లోనే అత్యంత మాస్ లుక్‌లో, పక్కా సీమ యాసతో అలరించనున్నారు. మురళి కిషోర్ అబ్బూరి దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ చిత్రంపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. సరికొత్త కథాంశంతో, అఖిల్ సరికొత్త మేకోవర్‌తో రాబోతున్న ఈ పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జూలై 10న థియేటర్లలో సందడి చేయడానికి సర్వం సిద్ధమైంది.




## దసరా బరిలో మెగాస్టార్.. ‘విశ్వంభర’ విడుదల తేదీ ఖరారు!

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ సోషియో-ఫాంటసీ అడ్వెంచర్ మూవీ ‘విశ్వంభర’ విడుదలపై ఎట్టకేలకు ఒక స్పష్టత వచ్చేసినట్లు తెలుస్తుంది. ఈ భారీ బడ్జెట్ విజువల్ వండర్ సినిమాను రాబోయే దసరా కానుకగా 2026, అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం సన్నాహాలు చేస్తుంది. ది వెయిట్ ఈజ్ ఓవర్! మెగాస్టార్ చిరంజీవి ఎపిక్ ఫాంటసీ ‘విశ్వంభర’ దసరా పండుగ కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వస్తోంది అంటూ పలువురు మీడియా, సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా పోస్ట్‌లు పెట్టడంతో దసరా రాబోతుండటం పక్కా అని తెలుస్తుంది. బ్లాక్‌బస్టర్ హిట్ ‘బింబిసార’ చిత్ర దర్శకుడు వశిష్ట ఈ సినిమాను ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు. గతంలోనే ఈ సినిమా షూటింగ్ పూర్తయినప్పటికీ, అత్యుత్తమ అవుట్‌పుట్ కోసం భారీ విజువల్ ఎఫెక్ట్స్ మరియు గ్రాఫిక్స్ పనులపై చిత్రయూనిట్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. ‘అంజి’, ‘జగదేకవీరుడు అతిలోకసుందరి’ చిత్రాల తర్వాత చిరంజీవి నుండి వస్తున్న పూర్తి స్థాయి సోషియో-ఫాంటసీ సినిమా కావడంతో ఈ దసరాకు బాక్సాఫీస్ వద్ద మెగాస్టార్ సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని అభిమానులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.


## ‘నాగబంధం’ రిలీజ్‌కు ముందు బంపర్ ఆఫర్.. ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు కొత్త ప్లాన్!

పౌరాణిక అంశాలు, ఫాంటసీ అడ్వెంచర్, థ్రిల్లింగ్ కథాంశంతో తెరకెక్కిన ‘నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్’ సినిమా జులై 3న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు అభిషేక్ నామా రూపొందించిన ఈ చిత్రంలో విరాట్ కర్ణ, నభా నటేష్, ఐశ్వర్య మీనన్ ప్రధాన పాత్రల్లో నటించారు. విడుదలకు ముందే ఈ సినిమాపై మంచి అంచనాలు ఏర్పడగా, ఇప్పుడు మేకర్స్ మరో ప్రత్యేక నిర్ణయంతో అందరి దృష్టిని ఆకర్షించారు. సినిమా విడుదల రోజునే ప్రేక్షకులను థియేటర్లకు ఆకర్షించేందుకు చిత్ర బృందం ‘బై వన్ గెట్ వన్’ (దీూ+ూ) ఆఫర్‌ను ప్రకటించింది. ఒక టికెట్ కొనుగోలు చేస్తే మరో టికెట్ ఉచితంగా అందించే ఈ స్కీమ్‌ను తొలి రోజు నుంచే అమలు చేస్తున్నారు. ఇటీవల బాలీవుడ్ సినిమాల్లో ఇలాంటి ప్రమోషనల్ ఆఫర్లు ఎక్కువగా కనిపిస్తుండగా, ఇప్పుడు తెలుగు సినిమాల్లో కూడా ఈ తరహా మార్కెటింగ్ వ్యూహాలు చోటుచేసుకోవడం ఆసక్తికరంగా మారింది. అయితే, ఈ ఆఫర్ కేవలం హిందీ వెర్షన్‌కు మాత్రమే వర్తిస్తుందని చిత్ర బృందం స్పష్టం చేసింది. తెలుగు లేదా ఇతర భాషల వెర్షన్లకు ఈ సదుపాయం ఉండదు. ‘నాగబంధం’ను అత్యంత భారీ నిర్మాణ విలువలతో రూపొందించారు. పౌరాణిక కథాంశానికి ఆధునిక విజువల్ ఎఫెక్ట్స్‌ను జోడిస్తూ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేలా సినిమాను తీర్చిదిద్దినట్లు మేకర్స్ చెబుతున్నారు. ముఖ్యంగా సినిమాలో ఉపయోగించిన ఎఖీశ, ఫాంటసీ ప్రపంచం, యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉండనున్నాయని ప్రచార చిత్రాలు సూచిస్తున్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభించింది. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, అడ్వెంచర్ అంశాలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. ఈ చిత్రంలో విరాట్ కర్ణ, నభా నటేష్, ఐశ్వర్య మీనన్‌తో పాటు సీనియర్ నటులు జగపతి బాబు, మహేష్ మంజ్రేకర్, మురళీ శర్మ, దక్ష నగర్కర్, రిషభ్ సాహ్నీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కథలో ప్రతి పాత్రకు ప్రత్యేక ప్రాధాన్యం ఉండేలా దర్శకుడు అభిషేక్ నామా రూపకల్పన చేసినట్లు తెలుస్తోంది. రిలీజ్‌కు ముందే మంచి బజ్‌ను సొంతం చేసుకున్న ‘నాగబంధం’కు దీూ+ూ ఆఫర్ ఎంతవరకు ఉపయోగపడుతుందనేది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా హిందీ మార్కెట్‌లో ఈ వ్యూహం ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడంలో ఎంత మేర సక్సెస్ అవుతుందో చూడాలి.




## కౌంట్‌డౌన్ మొదలు.. ‘ది ఒడిస్సీ’ నుంచి కొత్త ట్రైలర్ విడుదల!

ప్రపంచవ్యాప్తంగా సినిమా లవర్స్ ఎంతగానో ఎదురుచూస్తున్న హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ విజువల్ వండర్ ‘ది ఒడిస్సీ’ నుంచి సరికొత్త ‘కౌంట్‌డౌన్ ట్రైలర్’ విడుదలైంది. యూనివర్సల్ పిక్చర్స్ రిలీజ్ చేసిన ఈ ఫైనల్ ట్రైలర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా ఆమాంతం పెంచేసినట్లు తెలుస్తుంది. గ్రీక్ పురాణాల నేపథ్యంలో ఒక అద్భుతమైన యాక్షన్ అడ్వెంచర్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతుండగా.. ట్రోజన్ యుద్ధం తర్వాత ఇథాకా రాజు ‘ఒడిస్సియస్’ తన సొంత రాజ్యానికి, భార్య వద్దకు తిరిగి రావడానికి చేసిన 10 సంవత్సరాల సుదీర్ఘమైన, ప్రమాదకరమైన ప్రయాణమే ఈ సినిమా కథాంశం. ఈ చిత్రంలో ఒడిస్సియస్‌గా హాలీవుడ్ స్టార్ నటుడు మాట్ డామన్ నటిస్తుండగా, అతని భార్య పెనెలోప్ పాత్రలో అన్నే హాత్వే కనిపిస్తోంది. తాజాగా విడుదలైన ట్రైలర్‌లో సముద్రపు తుఫానులు, యుద్ధ సన్నివేశాలు, భయంకరమైన సైక్లోప్స్ (భారీ ఆకారంలో ఉండే రాక్షసులు) సైరెన్స్ ఎదుర్కొనే దృశ్యాలను గ్రాండ్‌గా చూపించారు. ఈ చిత్రంలో టామ్ హాలండ్, రాబర్ట్ ప్యాటిన్సన్, జెండయా, లుపితా న్యాంగో, షార్లిజ్ థెరాన్ వంటి స్టార్ నటులు నటిస్తుండగా.. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం జూలై 17న గ్రాండ్‌గా విడుదల కానుంది.




Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com